


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 9 సంచిక : 357 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ గురువారం 27 ఆగస్టు 2026 వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE :357 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA THU 27 AUGUST 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## పేపర్ లీక్ ఆరోపణలు.. మహారాష్ట్ర డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రిక్రూట్‌మెంట్ రద్దు




- పేపర్ లీక్ ఆరోపణలతో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ గ్రూప్-బి పరీక్ష రద్దు
- మొత్తం రిక్రూట్‌మెంట్ ప్రక్రియను రద్దు చేసిన మహారాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్
- ప్రశ్నపత్రాన్ని రూ.40 లక్షలకు అమ్మారని ప్రతిపక్షాల ఆరోపణ
- విషయాన్ని తీవ్రంగా పరిగణించిన సీఎం.. సమగ్ర దర్యాప్తునకు హామీ
- ఇది అభ్యర్థుల పోరాట విజయమన్న కాంగ్రెస్ నేత

- మిగతా 2లో

## పేద మహిళలకు ఏటా రూ. 40 వేలు: అఖిలేశ్ యాదవ్ భారీ ఎన్నికల హామీ



- త్వరలో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు
- పోటాపోటీగా హామీలు గుప్పిస్తున్న బీజేపీ, ఎస్పీ
- ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న అఖిలేశ్

- మిగతా 2లో

## ఏఐతో మానవ సమాజానికి భారీ ప్రమాదం పొంచి ఉంది



- ఏఐ పట్ల ప్రభుత్వాలు అప్రమత్తం కావాలన్న బిల్ గేట్స్
- కొన్ని రంగాలు మాత్రమే మానవులకు ఉపాధి ఇవ్వగలవని అంచనా
- ఉపాధి రంగంలో తీవ్ర సంక్షోభం రానుందని ఆందోళన

- మిగతా 2లో

# కరువు కోరల్లో రైతులు.. చంద్రబాబు సర్కార్ నిద్రలో

### తీవ్రకరువులో కుంభకర్ణుడి మాదిరిగా చంద్రబాబు తీరు: వైఎస్ జగన్

- ఏపీలో తీవ్ర కరువు పరిస్థితులు.. 625 మండలాల్లో లోటు వర్షపాతం
- రైతులు పెట్టుబడులు పెట్టి ఎకరాకు రూ.15 వేల వరకు నష్టపోయారు: జగన్
- రాయలసీమ రైతులకు నీరు అందించడంలో చంద్రబాబు ప్రభుత్వం విఫలమైందని విమర్శ
- శ్రీశైలం నీటితో విద్యుత్ ఉత్పత్తికే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపణ
- నార్లు ఎండిపోతున్నా రైతులను ఆదుకునే చర్యలు లేవని ఆవేదన
- కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులకు సుమారు రూ.3 వేల కోట్ల నష్టం జరిగిందని వ్యాఖ్య
- పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం, ఉచిత విత్తనాలు అందించాలని డిమాండ్
- బీసీలకు తమ హయాంలో 11 మంత్రి పదవులు ఇచ్చామని జగన్ వెల్లడి
- వివిధ పథకాల ద్వారా బీసీలకు రూ.1.30 లక్షల కోట్లు అందించామని ప్రకటన




**తాడేపల్లి పెన్ పవర్ :** డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ సవాల్ విసిరితే ఇప్పటిదాకా చంద్రబాబు ప్రభు త్వం నుంచి సమాధానమే రాలేదని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహ న్‌రెడ్డి అంటున్నారు. రాష్ట్రంలో నెలకొన్న దారుణ పరిస్థితులపై బుధవారం ఆయన తాడేపల్లిలో మీడియా ద్వారా మాట్లాడారు. “రాష్ట్రంలో కరువు తీవ్రంగా ఉంది. మొత్తం 28 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. రాయలసీమతో పాటు కోస్తాలోనూ తీవ్ర కరువు నెలకొంది. అంత తీవ్ర పరిస్థితులు ఉన్నా చంద్రబాబు స్పందించడం లేదు. పైగా కుంభకర్ణుడిలా నిద్ర నటిస్తున్నారు. జూన్ నుంచి ఇప్పటిదాకా 52 శాతం వర్షపాతం నమోదైంది. మొత్తం 688 మండలాల్లో 625 మండలాల్లో లోటు వర్షపాతం ఉంది. అయినా రైతులను ఆదుకునే చర్యలేవీ చేపట్టలేదు.... ఎల్‌నినో ఎఫెక్ట్ ఉంది అని తెలుసు. జూన్‌లో తక్కువ వర్షాలు పడ్డాయని తెలుసు. జులైలోనూ అదే పరిస్థితి. అయినా పంటలకు నీళ్లు ఇస్తామని ఫోజులు ఇచ్చారు. వీళ్లు నీళ్లు ఇస్తారనే నమ్మకంతో రైతులు పెట్టుబడులు పెట్టారు. ఫలితంగా.. ఎకరాకు 15 వేలు నష్టపోయారు. కరువు డేంజర్ బెల్స్ మోగుతున్న చంద్రబాబు కనీసం స్పందించడం లేదు అని వైఎస్ జగన్ అన్నారు.

ఒకవైపు వర్షాలు లేక సంక్షోభం వస్తే మరోవైపు నీటిని విడుదల విషయంలో చంద్రబాబు మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారని వైఎస్ జగన్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాయలసీమ విషయంలో ఆయన మరీ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. శ్రీశైలం జలాశయంలో నీటితో తెలంగాణ, ఇటు కరువులో రైతుల గురించి ఆలోచించకుండా ఎడాపెడా విద్యుత్ ఉత్పత్తి మీద చంద్రబాబు దృష్టి సారించారని జగన్ ధ్వజమెత్తారు. అవకాశమున్నా పొత్తిరెడ్డిపాడు ద్వారా రాయలసీమకు నీరు ఇవ్వడానికి బాబుకు చేతులు రాలేదని వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. రానున్న రోజుల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉండబోతోంది. సెప్టెంబర్ 15 తర్వాత వర్షాలు తగ్గుముఖం పడతాయని వాతావరణ శాఖ చెబుతుంది. ఆ తర్వాత పరిస్థితి ఏంటి?. రాయలసీమకు నీరు ఎలా ఇస్తారు? అని కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు.

**కోర్టులకు వెళ్లేది చంద్రబాబే.. వద్దని చెప్పేది బాబే**

ఏపీలో బీసీ రిజర్వేషన్లపై కోర్టులకు వెళ్లేది చంద్రబాబే.. వద్దని చెప్పేది బాబే. కోర్టుకు వెళ్లొద్దని దొంగ ఏడుపులు ఏడ్చేది చంద్రబాబే అని మండిపడ్డారు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్. బీసీల అభ్యున్నతికి నిజాయితీగా కృషి చేసింది వైఎస్సార్‌సీపీనే. మా కేబినెట్‌లో 11 మంది బీసీలకు మంత్రి పదవులు ఇచ్చామని వైఎస్ జగన్ వెల్లడించారు.వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ తాజాగా తాడేపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ..‘బీసీలకు 34 శాతం రిజర్వేషన్లతో మేం ఎన్నికలకు వెళ్లాం. సుప్రీంకోర్టు, హైకోర్టులో చంద్రబాబు కేసులు వేయించారు. కోర్టులకు వెళ్లేది చంద్రబాబే.. వద్దని చెప్పేది బాబే. కోర్టుకు వెళ్లొద్దని దొంగ ఏడుపులు ఏడ్చేది చంద్రబాబే. బీసీల అభ్యున్నతికి నిజాయితీగా కృషి చేసింది మేమే. మా కేబినెట్‌లో 11 మంది బీసీలకు మంత్రి పదవులు ఇచ్చాం. 40 శాతం మంత్రి పదవులు బీసీలకే ఇచ్చాం.

- మిగతా 2లో



## కేసీఆర్ కోసం ఏపీని జగన్ నాశనం చేశారు

- జగన్ తన పర్యటనలో 102 ప్రాజెక్టులను వెనక్కి నెట్టారన్న కొల్లు రవీంద్ర
- అసెంబ్లీకి రాకుండా జగన్ ప్రెస్‌మీట్‌లకు పరిమితమయ్యారని ఎద్దేవా
- రైతులకు జగన్ ఏం మేలు చేశారో చెప్పాలని డిమాండ్

పెన్ పవర్ డెస్క్:2019–2024 మధ్య కాలంలో తెలంగాణ అభివృద్ధి పథంలో పయ నించగా, అదే సమయంలో

- మిగతా 2లో



## జెన్ జీ యువతతో సమావేశాలు.. కోటంరెడ్డిపై నారా లోకేశ్ ప్రశంసలు

- యువత ఆశలు, లక్ష్యాలను తెలుసుకోవడం నాయకులకు అవసరమన్న లోకేశ్
- యువతో జరిగే ఇలాంటి కార్యక్రమాల కోసం తాను కూడా ఎదురు చూస్తున్నానన్న మంత్రి
- లోకేశ్ ఆలోచనల నుంచే తాను ప్రేరణ పొందానన్న కోటంరెడ్డి

- మిగతా 2లో



## నేపాల్ వరదలు.. 95కు చేరిన మరణాలు

### 105 మంది భారతీయుల గల్లంతు

- మెరుపు వరదలతో నేపాల్‌లో భారీ విధ్వంసం
- మృతుల సంఖ్య 95కి చేరింది
- 500 మందికిపైగా గల్లంతు
- గల్లంతైన వారిలో 105 మంది భారతీయులు
- భోటెకోశీ నది ఉద్ధృతితో రసువా జిల్లాలో తీవ్ర నష్టం
- నేపాల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు
- బిహార్, యూపీకి కేంద్రం అలర్ట్
- టిబెట్‌లోనూ కొండచరియలతో నష్టం

పెన్ పవర్ డెస్క్:ఆకస్మిక వరదలు నేపాల్లో భారీ ప్రాణనష్టాన్ని మిగిల్చాయి. తాజాగా మరణాల సంఖ్య 95కి చేరినట్లు జాతీయ మీడియా పేర్కొంది. వందల సంఖ్యలో గల్లంతయిన వారి ఆచూకీ ఇంకా తెలియాల్సి ఉందని తెలిపింది. మరణాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం. వరద ప్రభావిత ప్రాంతాల్లో నేపాల్ ప్రభుత్వం సహాయక చర్యలను వేగవంతం చేసింది. మరోవైపు బిహార్లోని అధికారులు 6 జిల్లాల్లో ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత

- మిగతా 2లో

## నేపాల్‌లో జల విలయం.. ప్రధాని బాలేన్ షాతో మాట్లాడిన మోదీ



- నేపాల్‌ను ముంచెత్తిన ఆకస్మిక వరదలు
- 105 మంది భారతీయులు సహా 384 మంది పర్యాటకులు గల్లంతు
- సహాయక చర్యలు ముమ్మరం
- నేపాల్ ప్రధానితో ఫోన్ లో మాట్లాడిన మోదీ, సాయానికి సిద్ధమని ప్రకటన

- మిగతా 2లో

## కోదాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

### ఆగి ఉన్న కంటైనర్‌ను ఢీకొట్టిన ప్రైవేటు బస్సు..

# ఆరుగురి దుర్మరణం

- ప్రమాద సమయంలో బస్సులో 42 మంది ప్రయాణికులు
- మరో 20 మందికి తీవ్ర గాయాలు.. కొందరి పరిస్థితి విషమం
- హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తుండగా ఘటన




- మిగతా 2లో



## ఖాతాలో పాతిక వేలు.. నేతన్నలకు గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి సవిత

- ‘నేతన్న సేవ’ పథకంలో కొత్త దరఖాస్తుదారులకు ఈ నెలాఖరులోగా ఆర్థిక సాయం
- పరిశీలన అనంతరం అర్హులైన ప్రతి ఒక్కరి ఖాతాలో రూ. 25,000 జమ
- మొదటి విడతలో 71,536 మందికి రూ.166 కోట్లు అందించామని వెల్లడి
- చేనేత కార్మికులకు 50 ఏళ్లకే రూ. 4000 పెన్షన్ ఇస్తున్నామని స్పష్టీకరణ
- గత వైసీపీ ప్రభుత్వం చేనేత రంగాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శ

- మిగతా 2లో

## ఇక రాష్ట్రమంతటా ‘సంజీవని’.. సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- జనవరి 1 నుంచి ఏపీలో ‘సంజీవని’ ప్రాజెక్టు అమలు
- కుప్పం, చిత్తూరులో విజయవంతం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తరణ
- ఏఐ, డిజిటల్ హెల్త్ రికార్డులకు ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం ఆదేశం
- ప్రజల ఆరోగ్య సమాచారానికి పూర్తి భద్రత, గోప్యత
- కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం తగ్గించడమే లక్ష్యం



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ ‘సంజీవని’ ప్రాజెక్టును జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుప్పం, చిత్తూరు నియోజకవర్గాల్లో ప్రయోగా త్మకంగా అమలు చేసిన ఈ ప్రాజెక్టు అద్భుతమైన ఫలితాలు ఇవ్వడంతో, దీనిని రాష్ట్రమంతా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబం ధించిన 90 రోజుల కార్యాచరణ ప్రణాళికను అధికారులు సీఎంకు వివరించారు.ఈ సమీక్ష సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఆధారిత ఆరోగ్య సేవలు, ప్రతి పౌరునికి డిజిటల్ హెల్త్ రికార్డులు, వ్యాధుల ముందస్తు గుర్తింపు, సరైన చికిత్స, ఆ తర్వాత ఫాలో–అప్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. డిజిటల్ హెల్త్ రికార్డులతో ఈ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అమలు చేస్తే వైద్య సేవల్లో పెను మార్పులు తీసుకురావచ్చని, దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రజల ఆరోగ్య సమాచారం

- మిగతా 2లో

# ఎడిటర్ వ్యూ

## ఒతిడిలో నేతలు

అధికారంలో ఉన్నప్పుడు సరే.. లేనప్పుడు కూడా ఒత్తిడి పెంచడంపై వైసీపీ నియోజకవర్గాల ఇన్ ఛార్జుల్లో కలవరం మొదలయింది. స్థానిక సంస్థల ఎన్నికలు తమ పనితీరుకు గీటురాయిగా మార్చడాన్ని కొందరు ఆఫ్ ది రికార్డుగా తప్పుపడుతున్నారు. బలమైన అభ్యర్థులను నిలపాలని, ఏకగ్రీవం అయితే ఊరుకోనని జగన్ చేసిన వార్నింగ్ లు నియోజకవర్గాల ఇన్ ఛార్జులు ఇదేమి ఖర్మరా బాబూ అని నెత్తి బాదుకుంటున్నారు. అధికార పార్టీకి వ్యతిరేకంగా తాము రంగంలోకి దిగి పనిచేసినా, అందుకు ఫలితాలు రాకపోతే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమను బాధ్యులను చేస్తామని చెప్పడం ఎంత వరకూ సబబని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఎందుకంటే ఇంత వత్తిడి మధ్య ఎన్నికలను తట్టుకోవడం అం సామాన్యం కాదని చెబుతున్నారు.

**ఆర్థికంగా ఎదుర్కొనడం...**

ఎవరైనా తమ నియోజకవర్గం పరిధిలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులే గెలవాలని కోరుకుంటారని, అయితే అధికారంలో లేనప్పుడు బలమైన అభ్యర్థులు దొరకడం కష్టమవుతుందని, వారు ఆర్థికంగా తాము భరించలేమని పక్కకు తప్పుకుంటే, ఆ ఖర్చు తాము పెట్టుకోవాల్సి వస్తుందని నియోజకవర్గాల ఇన్ ఛార్జులు వాపోతున్నారు. ఇక ఏకగ్రీవాల విషయంలోనూ చివరి వరకూ తమ చేతుల్లో ఉండదని, అధికార పార్టీ ప్రలోభాలకు లొంగిచివరి నిమిషంలోనామినేషన్ ను ఉపసంహరించుకుంటే తాము దానికి ఎలా బాధ్యత వహిస్తామని ప్రశ్నిస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ ఇన్‌చార్జులు, సమన్వయకర్తలకు స్పష్టమైన టార్గెట్లు విధించడంతో క్షేత్రస్థాయిలో నేతలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం, అధికార పార్టీ నుంచి ప్రెషర్ కూడా ఇందులో ఉంటుందని చెబుతున్నారు.

**టార్గెట్ ఇదే...**

వైసీపీ అధినేత జగన్ విధించిన టార్గెట్లు మరియు నిబంధనలతో కొందరు నియోజకవర్గాల ఇన్ ఛార్జులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏకగ్రీవాలకు తావు ఉండకూడదు. రాష్ట్రంలో ఎక్కడైనా స్థానిక ఎన్నికలు ఏకగ్రీహం అయితే, ఆ నియోజకవర్గ ఇన్‌చార్జి లేదా అభ్యర్థికి వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఇవ్వబోనని జగన్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ప్రతి స్థానంలోనూ కూటమి ప్రభుత్వాన్ని ఎదుర్కొని బలమైన అభ్యర్థులను బరిలో నిలపాలని ఆదేశించారు. రానున్న రెండు నెలల పాటు నియోజకవర్గ ఇన్‌చార్జులు అందరూ తమ నియోజకవర్గాల్లోనే ఉంటూ క్రియాశీలకంగా పనిచేయాలని స్పష్టం చేశారు. లీగల్, మీడియా, సోషల్ మీడియా సెల్స్‌ను యాక్టివ్ చేసి ప్రభుత్వ వైఫల్యాలను, అధికారుల అతిని ఎప్పటికప్పుడు రికార్డ్ చేయాలని నిర్దేశించారు. అయితే ఇవన్నీ చేయాలంటే అన్నీఅనుకూలంగా పనిచేయాలని, తమను బలిపశువులను చేస్తే ఎలా అని కొందరు నియోజకవర్గాల ఇన్ ఛార్జులు నసపెడుతున్నారు.

## కేసీఆర్ కోసం ఏపీని జగన్ నాశనం చేశారు

- మొదటి పేజి తరువాయి

ఆంధ్రప్ర దేశ్ తీవ్రంగా నష్టపోయిందని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్‌కు తలొగ్గి జగన్ రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర ద్రోహం చేశారని ఆయన విమర్శించారు. జగన్ తన ఐదేళ్ల పాలనలో ఏకంగా 102 ప్రాజెక్టుల టెండర్లను రద్దు చేసి అభివృద్ధిని వెనక్కి నెట్టారని, ఆయన హయాంలో జరిగిన అరాచకాలు, దోపిడీని ప్రజలు ఇంకా మర్చిపోలేదని మండిపడ్డారు. చట్టసభలు, అసెంబ్లీ సమావేశాలకు జగన్ హాజరుకాకుండా కేవలం ప్రెస్‌మీట్‌లకే పరిమితం కావడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. రైతుల సంక్షేమం గురించి మాట్లాడే జగన్, తన పాలనలో రైతులకు అసలు ఏం మేలు చేశారో చెప్పాలని నిలదీశారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో తమ కూటమి ప్రభుత్వానికి, జగన్ పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని వివరిస్తూ... తమ ప్రభుత్వంలో రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ. 13,500 కోట్లు ఖర్చు చేయగా, జగన్ తన ఐదేళ్ల కాలంలో వెలుగొండ ప్రాజెక్టుకు కేవలం రూ. 800 కోట్లు మాత్రమే వెచ్చించారని ఆరోపించారు. ప్రపంచవ్యాప్తంగా 'ఎల్‌నినో' ప్రభావం ఉన్నప్పటికీ, ఇలాంటి ప్రకృతి విపత్తులను సమర్థంగా ఎదుర్కొని ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని కొల్లు రవీంద్ర కొనియాడారు.

## నేపాల్‌లో జల విలయం.. ప్రధాని బాలేన్ షాతో మాట్లాడిన మోదీ

పొరుగు దేశం నేపాల్‌ను భారీ వరదలు ముంచెత్తాయి. రసువా ప్రాంతంలోని భోటే కోశీ నదిలో బుధవారం ఆకస్మికంగా సంభవించిన వరదల కారణంగా పెను విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 100 మందికి పైగా భారతీయులతో సహా వందలాది మంది పర్యాటకులు గల్లంతయ్యారు. ఈ విపత్కర పరిస్థితుల్లో నేపాల్‌కు అండగా నిలుస్తామని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. బుధవారం నేపాల్ ప్రధాని బాలేంద్ర షాతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు. వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. నేపాల్‌కు అవసరమైన అన్ని రకాల మానవతా సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. "ఈ కష్టకాలంలో నేపాల్ సోదర సోదరీమణులకు భారత ప్రజలు తోడుగా ఉంటారు. సహాయక చర్యల కోసం మన బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి" అని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. నేపాల్ టూరిజం బోర్డు (ఎన్టీబీ) విడుదల చేసిన ప్రాథమిక నివేదిక ప్రకారం, ఈ వరదల్లో మొత్తం 384 మంది పర్యాటకులు గల్లంతయ్యారు. వీరిలో 105 మంది భారతీయులు, 93 మంది నేపాల్ పౌరులు, మిగిలిన వారు విదేశీయులు ఉన్నారు. గల్లంతైన విదేశీయులలో యూకే, ఆస్ట్రేలియా, అమెరికా, మలేషియా, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్ దేశాలకు చెందిన వారు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే, ఈ సంఖ్య ప్రాథమికమైనదేనని, ట్రావెల్ ఏజెన్సీలు, స్థానిక అధికారులతో కలిసి వివరాలను ధ్రువీకరిస్తున్నామని ఎన్టీబీ స్పష్టం చేసింది. గల్లంతైన వారు తొమ్మిది వేర్వేరు ట్రావెల్ ఏజెన్సీల ద్వారా నేపాల్ పర్యటనకు వచ్చారని ప్రాథమిక సమాచారం. కాఠ్మండు టైమ్స్ కథనం ప్రకారం, ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు ఏడుగురు మరణించినట్లు నిర్ధారణ అయింది. గల్లంతైన వారి ఆచూకీ కోసం అధికారులు, సహాయక బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. సమాచారం లేదా సహాయం కోసం పర్యాటకులు, వారి కుటుంబ సభ్యుల కోసం నేపాల్ టూరిజం బోర్డు పలు ఎమర్జెన్సీ నంబర్లను (1234, 1144, 9851289445) జారీ చేసింది. వరద ప్రభావిత ప్రాంతాల్లోని పర్యాటకులు ఆందోళన చెందవద్దని, అధికారిక ప్రకటనలను అనుసరించాలని సూచించింది.ద

## జెన్ జీ యువతతో సమావేశాలు..

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి 'జెన్ జీ' యువతతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడం పట్ల ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. తర్వాతి తరం ఆలోచనలను అర్థం చేసుకోవడానికి ఈ కార్యక్రమం ఒక అద్భుతమైన చొరవ అని ఆయన కొనియాడారు. ప్రస్తుత యువత ఆశలు, లక్ష్యాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, వారి నూతన ఆలోచనలను తెలుసుకోవడం నాయకులకు ఎంతో అవసరమని లోకేశ్ అన్నారు. యువత ఆకాంక్షలను సరిగ్గా అర్థం చేసుకుని, వారికి ఉపయోగపడే కార్యక్రమాలను రూపొందించడానికి ప్రజాప్రతినిధులు వారితో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచించారు. యువతతో జరిగే ఇటువంటి ఆసక్తికరమైన, లోతైన భావాల మార్పిడి కార్యక్రమాల కోసం తాను కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తెలిపారు. మరోవైపు, లోకేశ్ అభినందనలపై కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్పందిస్తూ... నారా లోకేశ్ దార్శనికత, ఆలోచనల నుంచి ప్రేరణ పొందే తాము ఈ 'జెన్ జీ' సమావేశాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. నవతరం యువత ఆలోచనలు, వారి ఆకాంక్షలు, ప్రభుత్వంపై వారి అంచనాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడమే ఈ సమావేశాల ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు.

# కరువు కోరల్లో రైతులు.. చంద్రబాబు సర్కార్ నిద్రలో

- మొదటి పేజి తరువాయి

11 రాజ్యసభ సీట్లలో నలుగురు బీసీలను పంపింది మేమే. రెండు డిప్యూటీ సీఎం పదవులు కూడా బీసీలకే ఇచ్చాం. అలాగే, 13 జెడ్పీ చైర్మన్ సీట్లలో ఆరు బీసీలకే ఇచ్చాం. 13 మేయర్ స్థానాల్లో బీసీలకే 9 ఇచ్చాం. 636 ఎంపీపీ స్థానల్లో బీసీలకే 239 ఇచ్చాం. 84 మున్సిపల్ చైర్మన్ స్థానాల్లో 44 బీసీలకే ఇచ్చాం. 196 ఏఎంసీ చైర్మన్ స్థానాల్లో బీసీలకే 76 ఇచ్చాం. ఇవ్వన్నీ చట్టం చేసి మరీ ఇవ్వడం వైఎస్సార్‌సీపీకే సాధ్యపడింది. బీసీలకు చట్ట సభల్లో 50 శాతం కేటాయించాలని పార్లమెంట్‌లో ప్రైవేటు బిల్లు పెట్టించాం. బీసీ కులగణన కోసం అసెంబ్లీలో తీర్మానం చేశాం. వివిధ పథకాల ద్వారా డీబీటీ పద్ధతిలో ఇచ్చాం. రూ.లక్షా 30వేల కోట్లు బీసీలకు అందజేశాం. బీసీల బతుకులను చంద్రబాబు బుగ్గిపాలు చేశాడు. మా హయాంలో అమలైన పథకాలను రద్దుచేశాడు. మేనిఫెస్టో హామీలను చెత్తబుట్టలో వేశాడు. రాజకీయంగా ఎదిగే బీసీలపై తప్పుడు కేసులు పెడుతున్నారు. యాక్సిడెంట్ కేసును హత్యాయత్నం కేసుగా మార్చి సీదిరి అప్పలరాజును జైలులో పెట్టించారు. ఓ మహిళా ఎస్ఐను అడ్డుపెట్టుకుని చింతాడ రవిని అక్రమంగా జైలుకు పంపారు. కర్నూలులో టీడీపీ కార్యకర్తలు దాడులు చేస్తే విరూపాక్షిపై తప్పుడు కేసులు పెట్టారు' అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.

**నార్లు ఎండుతున్నా.. చంద్రబాబు ధ్యాసంతా వాటి మీదే:**

నార్లు ఎండిపోతున్నా రైతులను ఆదుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం ముందుకు రావడం లేదని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నా దాన్ని గుర్తించేందుకు కూడా ఆయన ఇష్టపడటం లేదని అన్నారు. జూన్, జులైలోనే 52 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయని వైఎస్ జగన్ వెల్లడించారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు పంటల బీమా ప్రీమియం చెల్లించలేదని గుర్తు చేశారు. కూటమి పాలనతో ఇప్పటిదాకా రైతులకు సుమారు రూ.3 వేల కోట్ల నష్టం జరిగిందన్నారు. 2025 అక్టోబర్‌లో మొంథా తుపాను కారణంగా పంటలు దెబ్బతిన్నా.. ఇప్పటివరకు రైతులకు ఒక్క పైసా కూడా అందలేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన ఉచిత పంటల బీమా పథకాన్ని రద్దు చేయడంతో పాటు రైతులకు సున్నావడ్డీ పథకాన్ని కూడా నిలిపివేశారని అన్నారు.

తమ ప్రభుత్వ హయాంలో రైతుల కోసం రూ.7,800 కోట్లు ఖర్చు చేసి అండగా నిలిచామని జగన్ గుర్తు చేశారు. అయితే బాబు పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేకుండా చేశారని, పంటలు దెబ్బతిన్న రైతులకు ఇప్పటివరకు ఎలాంటి సాయం అందించలేదని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పుడు రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, ఉచిత విత్తనాలు ఎందుకు అందించలేదని ప్రశ్నించారు.

రైతుల సమస్యలపై దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం డైవర్షన్, రెడ్‌బుక్ రాజకీయాలపై దృష్టి సారిస్తోందని జగన్ విమర్శించారు. మంత్రులు ప్రచార ఆర్భాటాలకే పరిమితమయ్యారని, తమ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడంపైనే చంద్రబాబు దృష్టి ఉందని పేర్కొన్నారు.

కరువు పరిస్థితుల్లో ప్రజలు, రైతులను ఆదుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం వద్ద ఎలాంటి ప్రణాళిక ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎంగా తాను ఏం చేస్తున్నానో చంద్రబాబు ఆత్మపరిశీలన చేసుకోవాలని వైఎస్ జగన్ సూచించారు.

## కోదాడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం.. ఆగి ఉన్న కంటైనర్‌ను ఢీకొట్టిన ప్రైవేటు బస్సు.. ఆరుగురి దుర్మరణం

సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కోదాడ మండలం దొరకుంట శివారులో బుధవారం తెల్లవారుజామున ఆగి ఉన్న కంటైనర్ లారీని ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్ నుంచి ఏలూరుకు 42 మంది ప్రయాణికులతో ఈ ప్రైవేటు బస్సు బయలుదేరింది. కోదాడ సమీపంలోని దొరకుంట వద్దకు రాగానే, జాతీయ రహదారిపై నిలిపి ఉంచిన కంటైనర్‌ను డ్రైవర్ గమనించకపోవడంతో వేగంగా వెళ్లి ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు బస్సు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు ఏం జరిగిందో తెలుసుకునే లోపే ఘోరం జరిగిపోయింది. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 42 మంది ఉన్నారు. మృతుల్లో ముగ్గురు పురుషులు, ఇద్దరు మహిళలు ఉండగా, మరొకరి వివరాలు ఇంకా తెలియరాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను అంబులెన్స్‌ల ద్వారా కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

ప్రస్తుతం ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బస్సులో చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ ప్రమాదం కారణంగా రహదారిపై వాహనాల రాకపోకలకు కొంతసేపు అంతరాయం ఏర్పడింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పేపర్ లీక్ ఆరోపణలు.. మహారాష్ట్ర డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రిక్రూట్‌మెంట్ రద్దు

మహారాష్ట్రలో ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం కలకలం సృష్టించడంతో మహారాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎంపీఎస్‌సీ) కీలక నిర్ణయం తీసుకుంది. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ గ్రూప్-బి పోస్టుల భర్తీకి సంబంధించి చేపట్టిన నియామక ప్రక్రియను రద్దు చేస్తున్నట్లు బుధవారం ప్రకటించింది. ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన ఈ పరీక్షలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై చేపట్టిన ప్రాథమిక విచారణ అనంతరం ఈ మేరకు చర్యలు తీసుకుంది. ఈ పరీక్ష ప్రశ్నపత్రాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఏజెంట్ల ద్వారా ఒక్కో అభ్యర్థికి రూ. 40 లక్షల చొప్పున విక్రయించారని ప్రతిపక్ష ఎన్సీపీ (ఎస్పీ) ఎమ్మెల్యే రోహిత్ పవార్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారం కమిషన్ దృష్టికి వచ్చినప్పటికీ, కేవలం ఒక్క అభ్యర్థికి మాత్రమే ప్రశ్నాపత్రం చేరిందని పేర్కొనడం సరికాదని ఆయన విమర్శించారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ఎంపీఎస్‌సీ ఛైర్మన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు, ఈ అంశంపై తాను ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌ను కలిసి చర్చించానని బీజేపీ ఎమ్మెల్యే అభిమన్యు పవార్ వెల్లడించారు. పేపర్ లీకేజీని ముఖ్యమంత్రి తీవ్రంగా పరిగణించారని, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. పరీక్షకు ముందే ఒక అభ్యర్థికి ప్రశ్నపత్రం అందినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలడంతో, ఈ ఘటన తీవ్రతను పరిగణనలోకి తీసుకుని నియామక ప్రక్రియనే రద్దు చేస్తున్నట్లు ఎంపీఎస్‌సీ స్పష్టం చేసింది. కాగా, ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత విజయ్ వడెట్టివార్ స్వాగతించారు. ఇది పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా పోరాడుతున్న అభ్యర్థులకు లభించిన విజయమని ఆయన అభివర్ణించారు.

## పేద మహిళలకు ఏటా రూ. 40 వేలు: అఖిలేశ్ యాదవ్ భారీ ఎన్నికల హామీ

రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లో అధికార బీజేపీ, సమాజ్‌వాదీ పార్టీల మధ్య హామీల పోరు తీవ్రస్థాయికి చేరింది. రాష్ట్రంలో మూడోసారి పీఠాన్ని దక్కించుకోవాలని సీఎం యోగి ఆదిత్యనాథ్ వ్యూహాలు రచిస్తుండగా... ఎలాగైనా మళ్లీ అధికారంలోకి రావాలని అఖిలేశ్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు హామీలను గుప్పిస్తోంది. యోగి ఆదిత్యనాథ్ మహిళల సంక్షేమం కోసం ఇప్పటికే కీలక ప్రకటనలు చేశారు. 60 ఏళ్లు దాటిన మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడంతో పాటు, 12వ తరగతి పూర్తయిన 25 లక్షల మంది బాలికలకు ఉచితంగా ల్యాప్‌టాప్‌లు అందిస్తామని ప్రకటించారు. వీటితో పాటు 'రాణి లక్ష్మీబాయి పథకం' ద్వారా విద్యార్థినులకు 50 వేల ఉచిత స్కూటీలను పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు, అధికార పార్టీకి గట్టి పోటీ ఇస్తూ అఖిలేశ్ యాదవ్ 'స్త్రీ సమ్మాన్ సమృద్ధి యోజన' వేదికగా 10 భారీ హామీలతో ముందుకు వచ్చారు. పేద

మహిళలకు ఏటా రూ. 40 వేలు ఆర్థిక సాయం అందించడమే కాకుండా, రాబోయే రోజుల్లో ఈ మొత్తాన్ని పెంచుతామని మాటిచ్చారు. ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, ప్రతి నెలా 2 రోజుల ప్రత్యేక సాధారణ సెలవులు, వితంతువులు, నిరుపేదలకు శాశ్వత గృహాల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. విద్యా రంగానికి సంబంధించి 12వ తరగతి బాలికలకు ఉచిత ల్యాప్‌టాప్‌లు, ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి ఫీజు మాఫీ, ప్రైవేట్ బడుల్లో సగం ఫీజు భరిస్తామని తెలిపారు. ప్రతి తహసీల్‌లో పీజీ కళాశాల, జిల్లాకో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడంతో పాటు, మూతపడిన 26 వేల పాఠశాలలను తిరిగి తెరిపిస్తామని, మహిళలపై నేరాల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులను నెలకొల్పుతామని వెల్లడించారు.

## ఏఐతో మానవ సమాజానికి భారీ ప్రమాదం పొంచి ఉంది

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా విస్తరిస్తున్న తరుణంలో మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ అంతర్జాతీయ సమాజానికి తీవ్ర హెచ్చరికలు చేశారు. ప్రభుత్వాలు గనుక త్వరితగతిన అప్రమత్తమై నిబంధనలు తీసుకురాకపోతే మానవ సమాజానికి భారీ ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. గత సాంకేతిక విప్లవాలు ఉద్యోగ అవకాశాలను పెంచినప్పటికీ, ఏఐ విప్లవం మాత్రం అందుకు పూర్తి భిన్నమైనదని గేట్స్ స్పష్టం చేశారు. ఏఐ వల్ల అనేక ఉద్యోగాలు శాశ్వతంగా కనుమరుగైపోతాయని, కేవలం కొన్ని రంగాలు మాత్రమే మానవులకు ఉపాధిని ఇవ్వగలవని తెలిపారు. ఏఐ కోడింగ్ సామర్థ్యాలు తనను ఎంతగానో ఆశ్చర్యపరిచాయని, నిపుణులైన మనుషుల కంటే మెరుగ్గా పనిచేస్తున్న ఈ సాంకేతికత వల్ల సమీప భవిష్యత్తులోనే ఉపాధి రంగంలో తీవ్ర సంక్షోభం రానుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ కంపెనీలు దీనివల్ల వచ్చే ముప్పును తక్కువ చేసి చూపిస్తున్నాయని, పెట్టుబడులు తగ్గిపోతాయనే భయంతో అసలు ఆందోళనలను బహిరంగంగా అంగీకరించడం లేదని విమర్శించారు. మనుషుల ఉపాధిని కాపాడేందుకు గేట్స్ కొన్ని సంచలనాత్మక ప్రతిపాదనలు చేశారు. ఏఐ, రోబోలను ఉపయోగిస్తూ మనుషులను ఉద్యోగాల నుంచి తొలగించే కంపెనీలపై ప్రత్యేక పన్ను విధించాలని, ఆ ఆదాయంతో ఉద్యోగాలు కోల్పోయిన వారికి పునరావాసం కల్పించాలని సూచించారు. అలాగే కొన్ని రంగాలను కేవలం "మనుషులకు మాత్రమే పరిమితం" (ఎబఝుఅ =వంవతీజవ్స) చేయాలని... ఉదాహరణకు వైద్యరంగంలో రోగికి వ్యాధి వివరాలు చెప్పడం లేదా కేర్ గివింగ్ వంటి బాధ్యతలను మనుషులే నిర్వహించేలా చట్టాలు తేవాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా, జీవాస్త్రాలు లేదా కొత్త రకం రసాయన ఆయుధాలను అభివృద్ధి చేసేందుకు ఏఐని దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందంటూ హెచ్చరించారు. అణు ఆయుధాలు, అంతర్జాతీయ విమానయానానికి ఉన్నట్లే ఏఐ వినియోగం, నియంత్రణ కోసం ప్రపంచవ్యాప్తంగా కఠినమైన ఒప్పందాలు, పర్యవేక్షణ సంస్థలు ఏర్పాటు కావాలని సూచించారు.

## ఖాతాలో పాతిక వేలు.. నేతన్నలకు గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి సవిత

ఆంధ్రప్రదేశ్‌లో చేనేత కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి అండగా నిలుస్తుందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి వి. సవిత స్పష్టం చేశారు. 'నేతన్న సేవ' పథకం కింద కొత్తగా దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో ఈ నెలాఖరులోగా రూ. 25,000 జమ చేస్తామని ఆమె శుభవార్త తెలిపారు. పెనుకొండలో మంత్రి మాట్లాడుతూ ఈ వివరాలు వెల్లడించారు. తొలి విడతలో భాగంగా ఇప్పటికే 71,536 మంది నేతన్నలకు రూ. 166 కోట్ల ఆర్థిక సాయం అందించామని మంత్రి గుర్తుచేశారు. తాజాగా మరో 36,617 మంది ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారని, వాటి పరిశీలన ప్రక్రియ వేగంగా జరుగుతోందని తెలిపారు. ఈ నెలాఖరు నాటికి అర్హుల జాబితాను ఖరారు చేసి, ప్రతి ఒక్కరి ఖాతాలో రూ. 25,000 జమ చేస్తామని హామీ ఇచ్చారు. నేతన్న సేవ పథకంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనవసర రాద్ధాంతం చేస్తోందని ఆమె విమర్శించారు. వ్యవసాయం తర్వాత రాష్ట్రంలో అత్యధిక జనాభా ఆధారపడిన చేనేత రంగానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి సవిత అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం చేనేత కార్మికులను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. 2014-19 మధ్య చంద్రబాబు పాలన చేనేత కార్మికులకు స్వర్ణయుగమని, నేతన్నల కష్టాలు తెలిసిన వ్యక్తిగా చంద్రబాబు 50 ఏళ్లకే పెన్షన్ పథకాన్ని అమలు చేశారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ మాట నిలబెట్టుకుంటూ, 86,000 మంది నేతన్నలకు 50 ఏళ్లకే నెలకు రూ. 4,000 చొప్పున పెన్షన్ అందిస్తోందని వివరించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు, చెప్పని పథకాలను కూడా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా 52,952 మంది చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. మగ్గాలకు (హ్యాండ్లూమ్స్) 200 యూనిట్లు, పవర్ లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ నేతన్నల పక్షపాతి అని, వారి అభివృద్ధికి అన్ని చర్యలూ తీసుకుంటుందని మంత్రి సవిత భరోసా ఇచ్చారు.

## ఇక రాష్ట్రమంతటా 'సంజీవని'.. సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- మొదటి పేజి తరువాయి

యొక్క గోప్యతకు, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రబాబు అధికారులను గట్టిగా ఆదేశించారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యానికి సంబంధించిన అప్‌డేట్‌లను నేరుగా వారి మొబైల్ ఫోన్‌లకే పంపేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని సూచించారు. వ్యాధులను ముందుగానే గుర్తించి, నివారణ చర్యలు చేపట్టడం, సరైన సమయంలో చికిత్స అందించడం ద్వారా కుటుంబాలపై పడే వైద్య, విద్యా ఖర్చుల భారాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ఈ లక్ష్య సాధనలో 'సంజీవని' ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది.

## నేపాల్ వరదలు.. 95కు చేరిన మరణాలు

- మొదటి పేజి తరువాయి

ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఒక్కసారిగా నది ఉప్పొంగడంతో సంభవించిన మెరుపు వరదలు నేపాల్ ను అతలాకుతలం చేశాయి. ఈ ప్రకృతి విపత్తులో దాదాపు 500 మందికిపైగా గల్లంతయ్యారని నేపాల్ అధికారులు వెల్లడించారు. వీరిలో 105 మంది భారతీయ పర్యాటకులు ఉన్నట్లు తెలుస్తోంది. మరో 37 మంది ప్రవాస భారతీయులు ఉన్నారు. గల్లంతయిన వారిలో 93 మంది నేపాల్ జాతీయులూ ఉన్నారు. భోటెకోశీ నది బుధవారం ఉదయం ఉద్ధృతంగా ప్రవహించింది . నదిలో ప్రవాహం ఆకస్మికంగా పెరగడంతో రసువా జిల్లాలోని పలు గ్రామాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని నేపాల్ ఆర్మీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఇళ్లు, ప్రాజెక్టు కేంద్రాలు, వంతెనలు దెబ్బతిన్నాయి. ఇప్పటివరకు 95 మంది ప్రాణాలు కోల్పోయారు. 41 మంది భద్రతా సిబ్బంది గల్లంతయ్యారని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. నేపాల్ ప్రభుత్వం అత్యవసర సహాయక చర్యలు చేపడుతోంది. అయితే పర్వత ప్రాంతాలు కావడంతో సహాయక చర్యలు క్లిష్టంగా మారాయి.

**బిహార్, ఉత్తరప్రదేశ్‌కు అడ్వైజరీలు..**

నేపాల్‌కు సరిహద్దులో ఉన్న బిహార్, ఉత్తర్‌ప్రదేశ్‌కు కేంద్రం అడ్వైజరీలు జారీ చేసింది. గండక్ నది పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిస్థితి నిశితంగా పర్యవేక్షించాలని అధికారులకు సూచించింది. ప్రకృతి విపత్తు ప్రభావం చైనా (జప్త్రఅఖు)ను తాకింది. టిబెట్‌లోని చైనా-నేపాల్ సరిహద్దులో కొండచరియలు విరిగిపడటంతో ప్రాణనష్టం సంభవించింది. నివాస ప్రాంతాలకు నష్టం వాటిల్లింది. దీంతో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పూర్తిస్థాయి సహాయక చర్యలకు ఆదేశించారు. మరోవైపు, మెరుపు వరదలకు సంబంధించి ముందస్తు వార్నింగ్ ఇవ్వడంలో చైనా విఫలమైందనే ఆరోపణలు నేపాల్‌లో వినిపిస్తున్నాయి.

# కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మను కలిసిన బీజేపీ నాయకులు

**కాజులూరు, పెన్ పవర్,ఆగస్టు 26:** తమ బంధువుల వివాహ కార్యక్రమానికి హాజరయ్యేందుకు కాజులూరు మండలం జగన్నాథగిరి గ్రామానికి విచ్చేసిన కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మను కాజులూరు మండల బీజేపీ అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ,జగన్నాథగిరి ఎంపీటీసీ కొప్పన లక్ష్మీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం మండలంలో పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలు తదితర అంశాలపై వారు కేంద్ర మంత్రితో చర్చించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# పశ్చిమ బెంగాల్ తీరంలో ఏడుగురు మత్స్యకారులు సురక్షితం

**మత్స్యకారుల కుటుంబాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్**



**అల్లవరం, పెన్ పవర్, ఆగస్టు 26:** అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన ఏడుగురు మత్స్యకారులు పశ్చిమ బెంగాల్ తీరంలో సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారణ అయిందని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. మత్స్యకారుల క్షేమ సమాచారం తెలియడంతో వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. ఈ నెల 3వ తేదీన ఓడలరేవు నుంచి సముద్ర వేటకు వెళ్లిన ఏడుగురు మత్స్యకారులు ప్రయాణిస్తున్న బోటులో సాంకేతిక సమస్య తలెత్తడంతో పశ్చిమ బెంగాల్ తీరానికి చేరుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. మత్స్యకారుల ఆచూకీ కోసం జిల్లా యంత్రాంగం, మత్స్యశాఖ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టగా, వారు అక్కడ క్షేమంగా ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. బోటు యజమాని సోదరుడు భవానీ ప్రసాద్‌తో అధికారులు మాట్లాడి మత్స్యకారుల వివరాలను నిర్ధారించినట్లు తెలిపారు. మత్స్యకారుల ఆచూకీ కోసం ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చేపట్టిన సమన్వయ చర్యలతో వారి క్షేమ సమాచారాన్ని తెలుసుకోగలిగామని కలెక్టర్ పేర్కొన్నారు. మత్స్యకారులను పశ్చిమ బెంగాల్ నుంచి స్వస్థలానికి సురక్షితంగా తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తున్నామని పేర్కొన్నారు. మత్స్యకారుల భద్రత, సంక్షేమానికి జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని డా. ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. మత్స్యకారులు స్వస్థలానికి చేరుకునే వరకు అవసరమైన అన్ని చర్యలను పర్యవేక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# భక్తిశ్రద్ధలతో దేవతామూర్తులకు అభయహస్తాల సమర్పణ



**పెన్ పవర్ ప్రతినిధి (పిఠాపురం) ఆగస్టు 26** పిఠాపురం పట్టణంలోని చింతావారి వీధిలో కొలువైన శ్రీ లక్ష్మీ గణపతి సహిత సీతారామాంజనేయ ఆలయంలో బుధవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.
పిఠాపురానికి చెందిన సమయమంతుల శివశంకర ప్రసాద్, అనంతలక్ష్మి దంపతులు మహాలక్ష్మి అమ్మవారు, లక్ష్మీ గణపతి, శ్రీరాముల వారికి ప్రత్యేకంగా తయారు చేయించిన ఇత్తడి అభయహస్తాలను ఆలయానికి సమర్పించారు. దాత దంపతులు సమర్పించిన అభయహస్తాలకు ఆలయ అర్చకులు పోతుకూసి కాశీ విశ్వనాథ శాస్త్రి, ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా దేవతామూర్తులకు అభయహస్తాలను అలంకరించారు.
ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం దాత కుటుంబ సభ్యులను ఆలయ నిర్వాహకులు ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.
దేవతామూర్తులకు అభయహస్తాలను సమర్పించడం ద్వారా భక్తులపై దైవానుగ్రహం, రక్షణ కలగాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.
కార్యక్రమంలో పిఠాపురం మున్సిపల్ మాజీ వైస్‌చైర్‌పర్సన్ కొత్తపల్లి పద్మా బుజ్జి, కోరుమిల్లి సూర్యనారాయణ, చింతా వెంకటేశ్వరరావు, వంగలపూడి సత్యనారాయణ, కొత్తపల్లి వీర రామ రాఘవ, దేగల సత్తిబాబు తదితరులు, పలువురు భక్తులు, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు తాలూకా ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, ఆగస్టు, 26:** కాకినాడ జిల్లా మండల కేంద్రమైన ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయపు సమావేసపు హాలులో ఉద్యోగ, ఉపాధ్యాయ, వివిధ అసోసియేషన్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల అసోసియేషన్ నుండి ప్రత్తిపాడు తాలూకా నూతన ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఏపీ ఎన్జీఓ ప్రత్తిపాడు తాలూకా చైర్మన్, మాకినీడి నాగ సత్యనారాయణ చైర్మన్ గాను, ప్రత్తిపాడు మండలం యుటిఎఫ్ అధ్యక్షులు, కోడి శ్రీనివాసరావు కార్యదర్శి గాను, ఏపీటీఎఫ్,గోర్స దుర్గాప్రసాద్ ఉపాధ్యక్షులుగా గాను, జనరల్ సెక్రెటరీగా జువ్వల రాజా, కోశాధికారిగా ఎం లక్ష్మీనారాయణ, జాయింట్ సెక్రెటరీగా మోర్త చందర్రావు, కార్యవర్గ సభ్యులుగా జిఎస్ ప్రసాద్ బాబు, పి ప్రసన్న కుమార్, సిహెచ్ వి సత్యవతి, ఆర్ రామలింగేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రతిపాడు ఎం.పి.డిఓ, ఎం వి ఆర్ కుమార్ బాబు, ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఏఓ,ఎ ఎస్ ఎన్ మూర్తి, కాశీ విశ్వనాధ్, ఏపీ ఎన్జీఓ కాకినాడ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రామిశెట్టి రాంబాబు, ప్రత్తిపాడు మండలం యు టి ఎఫ్ కార్యదర్శి,ఎం వి రమణ, సి హెచ్ ఎల్ గణేష్, ఆర్జిఎల్ ఈశ్వరుడు, సూర్యనారాయణ, నాగేశ్వరరావు, స్వామి కుమార్,కొట్టేటి అప్పారావు,వి సురేష్, డి రాజబాబు తదితరులు పాల్గొని ఏపీ జెఎసి నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

# ధర్మవరంలో పలు కుటుంబాలకు వైసిపి అధికార ప్రతినిధి మురళీకృష్ణంరాజు పరామర్శ.





**-పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత.**

**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, ఆగస్టు, 26:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో పలు కుటుంబాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నరసాపురం పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు, ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు బుధవారం పరామర్శించారు. ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన నూలు సత్యనారాయణ భార్య శేషారత్నం ఇటీవల కాలంలో ఆరోగ్యం బాగోలేని కారణంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న మురళీకృష్ణంరాజు, వారి కుమారులు వెంకన్న,నాగేశ్వరరావుతోపాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని,సానుభూతిని తెలియజేసి వారి పవిత్ర ఆత్మకు చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించడమే కాకుండా,ఆ నిరుపేద కుటుంబానికి 5000 రూపాయలుఆర్థిక సాయం అందజేసారు. అదే గ్రామానికి చెందిన గొర్ల లోవయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మురళీ కృష్ణంరాజు లోవయ్య భార్య పిల్లలను పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పడమే కాకుండా, 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ధర్మవరం గ్రామానికి చెందిన జువ్వల ప్రసాదరావు ఇటీవల కాలంలో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మురళీకృష్ణంరాజు వారి కుమారుడు రెడ్డియ్యతోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. అదే గ్రామానికి చెందిన కందా భద్రం ఇటీవల కాలంలో అకాల మృతి చెందారు. విషయము తెలుసుకున్న మురళీకృష్ణరాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని తెలియజేయడమే కాకుండా, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ధర్మవరం గ్రామానికి చెందిన పెండ్యాల అప్పన్న భార్య పెండ్యాల అప్పలరాజు ఇటీవల కాలంలో మృతిచెందారు. దీంతో విషయం తెలుసుకున్న మురళీకృష్ణంరాజు వారి కుమారుడు నాగస్వామి తోపాటు కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి వారి కుటుంబానికి తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు,కోన బాబ్జి, పలివెల లక్ష్మీనారాయణ,గుద్దేటి రమేష్,కప్పుల సత్యనారాయణ, కొండేటి శ్రీను పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# 23 రోజుల ఉత్కంఠకు తెర.. ఏడుగురు మత్స్యకారులు క్షేమం






**రామచంద్రపురం, పెన్ పవర్, ఆగస్టు 26:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన ఏడుగురు మత్స్యకారులు 23 రోజుల తర్వాత క్షేమంగా ఉన్నట్లు సమాచారం అందడంతో వారి కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. అల్లవరం మండలం ఓడలరేవు నుంచి ఈ నెల 3న వేటకు వెళ్లి గల్లంతైన బోటు ఆచూకీ లభించడంతో పాటు,అందులో ఉన్న ఏడుగురు మత్స్యకారులు సురక్షితంగా ఒడిశాలోని పారాదీప్ తీరానికి చేరుకున్నట్లు అధికారులు ధృవీకరించారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు.
మత్స్యకారుల ఆచూకీ కోసం గత 23 రోజులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాలు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ ఈ ఘటనపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తూ పరిస్థితిని సమీక్షించారని తెలిపారు. గాలింపు చర్యల్లో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. బెంగాల్--ఒడిశా సరిహద్దు ప్రాంతంలో మత్స్యకారుల ఆచూకీ లభించినట్లు సమాచారం అందిన వెంటనే వారిని స్వస్థలాలకు తీసుకువచ్చేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. అవసరమైతే పశ్చిమ బెంగాల్, ఒడిశా ప్రాంతాలకు ప్రత్యేక అధికారుల బృందాన్ని పంపించి మత్స్యకారులను సురక్షితంగా స్వగ్రామాలకు చేర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.
“23 రోజులుగా ఆందోళనలో ఉన్న మత్స్యకారుల కుటుంబాలకు ఇది ఎంతో సంతోషకరమైన వార్త. ప్రభుత్వం వారి వెంటే నిలబడి,వారిని త్వరితగతిన స్వస్థలాలకు తీసుకువచ్చే బాధ్యతను నిర్వర్తిస్తుంది” అని మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు.



## ఏడువారాల వెంకన్న దర్శనానికి భక్తుల వెల్లువ

- నిత్య అన్నదానానికి రూ.50 వేల విరాళం





**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 26:** ఏడువారాల వెంకన్న దర్శనానికి తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. ఏడువారాల నోములు ఆచరించిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆలయ మాడ వీధుల్లో ఏడు ప్రదక్షిణలు నిర్వహించిన అనంతరం అష్టోత్తర పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు.ఏడేడు జన్మల పుణ్యఫలంగా భావించే ఏడువారాల వెంకన్న దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతుండటంతో ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. భక్తులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబ సభ్యుల క్షేమం, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థిస్తున్నారు.ఆలయ సన్నిధిలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి భక్తులు తమ వంతుగా విరాళాలు అందిస్తూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్నారు. ఈ క్రమంలో విశాఖపట్నానికి చెందిన కంచపు సన్యాసిరావు--సత్యవతి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి రూ.50 వేల విరాళాన్ని అందించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించాగా ఆలయ సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు దంపతులను అభినందించి, స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు.

## హెచ్ సి ఎల్-టెక్ ఇంటర్వ్యూలకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు అవకాశం

**కాకినాడ , పెన్ పవర్, ఆగస్టు 26:** ఇంటర్మీడియట్ బోర్డు, హెచ్ సి ఎల్ టెక్ సంయుక్త ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలో 2025--26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఉద్యోగావకాశాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించ నున్నట్లు ఇంటర్మీడియట్ విద్యా ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి జె. రాంబాబు తెలిపారు. 2025--26లో 75 శాతం ఉత్తీర్ణత సాధించిన నాన్-మ్యాథ్స్ విభాగానికి చెందిన బైపీసీ, సీఈసీ, అన్ని ఒకేషనల్ కోర్సుల విద్యార్థులతో పాటు 75 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన ఎంపీసీ ఎంఈసీ విద్యార్థులు ఈ ఇంటర్వ్యూలకు అర్హులని తెలిపారు.ఆగస్టు 29, 2026 ఉదయం 10 గంటలకు కాకినాడ బాలాజీ చెరువు, లలిత జ్యువలరీ ఎదురుగా ఉన్న పిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనంలో హెచ్ సీఎల్ టెక్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఆసక్తి గల విద్యార్థులు ముందుగా ష్ట్రజూం://తీవష్ట్రఅర్‌తీఖ్ఆశీఅం.ష్ట్రఎశ్రీవఎష్ట్రఎవవ.ఓశీఎ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. 2025--26లో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన అర్హత కలిగిన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాంబాబు కోరారు.మరిన్ని వివరాల కోసం టెక్ ప్రతినిధి, కార్యక్రమ నిర్వాహకులు తుమ్మల శివకుమార్ (ఫోన్: 8919879208)ను సంప్రదించాలని తెలిపారు. ఇంటర్వ్యూ వేదిక: పిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల,లలిత జ్యువలరీ ఎదురుగా,బాలాజీ చెరువు, కాకినాడ.

## బూత్ స్థాయిలో వైఎస్సార్సీపీని మరింత బలోపేతం చేస్తా

- జగన్‌ను కలిసిన రాష్ట్ర బూత్ కమిటీల విభాగం కార్యదర్శి మాలిరెడ్డి పాపారావు



**గండేపల్లి, పెన్ పవర్, ఆగస్ట్, 26:** గండేపల్లి మండల నాయకంపల్లి గ్రామానికి చెందిన మలిరెడ్డి పాపారావు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బూత్ కమిటీల విభాగం కార్యదర్శిగా నియమితులు అయినందున బుధవారం వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనకు పార్టీ రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించినందుకు జగన్‌కు పాపారావు కృతజ్ఞతలు తెలిపారు.
తన నియామకానికి సహకరించిన జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ మంత్రి తోట నరసింహం, పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీరాంజీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
అనంతరం పాపారావు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. రానున్న రోజుల్లో బూత్ స్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసి, వైఎస్సార్సీపీని మరింత పటిష్టం చేసేందుకు అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో కార్యకర్తలను మరింత చైతన్యపరుస్తామని తెలిపారు.

# ర్యాలిలో వైభవంగా శ్రీ జగన్మోహిని కేశవ స్వామి మాస కళ్యాణం





**సెప్టెంబర్ 23న తదుపరి మాస కళ్యాణం.. భక్తులు ఆన్‌లైన్‌లో పాల్గొనే అవకాశం**

**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 26:** కోనసీమ జిల్లా ర్యాలి గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి, గోపాల స్వామి వారి దేవస్థానంలో బుధవారం శ్రవణ నక్షత్ర మాస కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ అర్చకులు, వేద పండితులు అత్యంత వైభవంగా నిర్వహించారు. వాడపల్లి శేషాచార్యులు ఆధ్వర్యంలో, వేద పండితులు వెంకట అవధాని వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.
ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం దేశవ్యాప్తంగా ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. ఆలయంలోని ఏకశిలా సాలగ్రామ విగ్రహం ముందు భాగంలో శ్రీ కేశవ స్వామి రూపంలో, వెనుక భాగంలో జగన్మోహిని రూపంలో భక్తులకు దర్శనమిస్తుంది. ఈ అరుదైన శిల్పస్వరూపం ఆలయానికి విశిష్టతను తీసుకువచ్చింది.
వశిష్ఠ, గౌతమి గోదావరి ఉపనదుల మధ్య ఉన్న ర్యాలి క్షేత్రానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా దేశంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తుంటారు. స్వామివారి దర్శనం, ప్రత్యేక పూజలు, కళ్యాణోత్సవాల్లో పాల్గొని తమ కోరికలు నెరవేరాలని భక్తులు ప్రార్థిస్తుంటారు.
సెప్టెంబర్ 23న తదుపరి మాస కళ్యాణం
ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి ద్వారపురెడ్డి సురేష్ బాబు మాట్లాడుతూ, తదుపరి మాస కళ్యాణం 23-09-2026న నిర్వహించనున్నట్లు తెలిపారు. వివాహం, సంతానం, విద్య, ఉద్యోగం, బదిలీ, పదోన్నతి, విదేశీయానం, ఆరోగ్యం, వ్యాపారం తదితర కోరికలతో స్వామివారి మాస కళ్యాణంలో భక్తులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు.మాస కళ్యాణంలో పాల్గొనదలచిన భక్తులు ం91 99113 34733 నంబరుకు సంప్రదించి, ఆన్‌లైన్ ద్వారా రూ.750/- రుసుము చెల్లించి పూజలో పాల్గొనే అవకాశం ఉందన్నారు. పూజ అనంతరం ప్రసాదాన్ని భక్తులకు పోస్టు ద్వారా పంపించే ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు.అత్యంత పురాతన ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని కొనసాగిస్తూ భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ర్యాలి జగన్మోహిని కేశవ స్వామి క్షేత్రంలో మాస కళ్యాణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.

## వెలిగొండ ప్రాజెక్ట్‌తో 30 ఏళ్ల కరువు సీమ కల సాకారం



**కాకినాడ , పెన్ పవర్ ఆగస్టు 26:** ఉమ్మడి ప్రకాశం, రాయలసీమ ప్రాంతాలకు కృష్ణా జలాలను అందించి కరువు రహిత ప్రాంతంగా మార్చాలన్న లక్ష్యంతో 1996 మార్చి 5న అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ మేయర్, సుంకర పావని తిరుమల కుమార్ తెలిపారు.30 ఏళ్ల క్రితం ప్రారంభమైన ప్రాజెక్టు నిర్మాణంలో ఎదురైన అనేక అవాంతరాలను అధిగమించి, అదే చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆగస్టు 31న వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్-1ను ప్రారంభించి నల్లమల సాగర్‌కు నీటిని విడుదల చేయనున్నారని పేర్కొన్నారు. గతంలో నిలిచిపోయిన పునరావాస ప్రక్రియను ఎన్డీయే కూటమి ప్రభుత్వం పునఃప్రారంభించి నిర్వాసిత కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు. ప్రాజెక్టు నిర్వాసితులకు ఇప్పటికే విడతలవారీగా సుమారు రూ.768 కోట్ల పరిహారాన్ని ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు.ఫేజ్-1 ద్వారా 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుందని, ఫేజ్-2 పూర్తయితే మొత్తం 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు సుమారు 23 లక్షల మందికి స్వచ్ఛమైన తాగునీరు అందుతుందని పావని వివరించారు. తీవ్ర ఫ్లోరైడ్ సమస్యతో బాధపడుతున్న ప్రాంతాలకు జల్ జీవన్ మిషన్, వెలిగొండ ప్రాజెక్టు జలాల ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ అందించి శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు.వెలిగొండ జలాలతో పాటు మార్కాపురం ప్రాంతంలో పారిశ్రామిక, వాణిజ్య అభివృద్ధికి బెంగళూరు--అమరావతి హైవే, రామాయపట్నం పోర్టు అనుసంధానం, హార్టికల్చర్ హబ్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు."ప్రతి రైతు పొలానికి నీరు, ప్రతి యువకుడికి ఉపాధి, ప్రతి కుటుంబానికి భరోసా" అనే సంకల్పంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పావని అన్నారు. దశాబ్దాల కరువుకు ముగింపు పలుకుతూ శ్రీశైలం మల్లన్న పాదాల చెంత నుంచి మార్కాపురం చెన్నకేశవుని నేలకు కృష్ణమ్మను తీసుకువస్తున్న ఈ చారిత్రక ఘట్టంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.

## జగపతినగరంలో అంగరంగ వైభవంగా పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు.

-ముఖ్య అతిథిగా పాల్గొన్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.



**కిర్లంపూడి, పెన్ పవర్, ఆగస్టు, 26:** కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో పైడితల్లి అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు.మహిళలు భారీ ఎత్తున పాల్గొని బోనాలతో ఊరేగుతూ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. అమ్మవారి జాతర మహోత్సవాలకు జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు స్వయంగా బోనాలు నెత్తిన పెట్టి జాతరలో పాల్గొని సందడి చేశారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ పైడితల్లి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపైనా సుభిక్షంగా ఉండాలన్నారు.గ్రామాల్లో సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ఇలాంటి జాతరలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.మహిళలు భక్తిశ్రద్ధలతో జాతరలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ సభ్యులు చదరం చంటిబాబు,కిర్లంపూడి సొసైటీ అధ్యక్షులు కుర్ల చినబాబు, టిడిపి నాయకులు తూము కుమార్,కాళ్ళ వెంకటేష్, ఆలయ కమిటీ చైర్మన్ కర్రి సూర్యకుమార్, ఆలయ కమిటీ సభ్యులు దాడి బాబి, శరకణం శివ, చదరం ఆదిబాబు, రాపేటి ఇంద్ర అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం-అప్పన్నపాలెం వంతెన నిర్మించాలంటూ ప్రజాసంఘాల డిమాండ్.

16 గ్రామాల ప్రజల కష్టాలు పట్టించుకోని నాయకుల తీరుపై పలు స్వచ్ఛంద సేవా సంస్థల ఆగ్రహం.





**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 26:** ఏలేశ్వరం-అప్పన పాలెం వంతెన నిర్మించాలని డిమాండ్ చేస్తూ పలు ప్రజాసంఘాలు కూలిన బ్రిడ్జి వద్ద బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏకే న్యూస్ ఏపీ ఎండి అధికార్ ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. వంతెన కూలి 6 సంవత్సరములు కావస్తున్న ఎప్పటి వరకు వంతెన నిర్మాణంపై ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం పట్ల పలు స్వచ్ఛంద సేవా సంస్థలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరి నారాయణ, ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు లు అప్పన పాలెం వంతెన ఒక సంవత్సరం లోపు ప్రారంభించి, పూర్తి చేస్తామని ప్రజా వేదికలపై హామీ ఇచ్చారు. కానీ ఆ దిశగా ఏ విధమైన చర్యలు లేవని అధికార్ ఆరోపించారు. కొత్త వంతెన నిర్మాణానికి 15 లక్షలు, 18 లక్షలు రూపాయలు ఖర్చు అవుతుందని అంచనాలు సదరు ఇంజనీరింగ్ అధికారులు అంచనాలు వేసినట్లు నాయకులు ప్రకటించారు. వంతెన నిర్మాణానికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ లేకుండా అంచనాలు ఎలా తయారు చేశారని అధికార్ ప్రశ్నించారు. డీ పీ ఆర్ లు పేరుతో కాలయాపన చేస్తున్నారని, ఆరు సంవత్సరములుగా ప్రజల పడుతున్న కష్టాలు ప్రజా ప్రభుత్వాలకు తెలియకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. వీలైనంత త్వరలో అప్పన పాలెం వంతెన నిర్మాణం చేపట్టకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ దీక్షకు అప్పన్నపాలెం, పరిసర గ్రామాల ప్రజలు,విద్యార్థులు, యువకులు, మహిళలు,పలువురు పాత్రికేయులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఎండి అధికార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా అప్పన్నపాలెం వంతెన నిర్మాణాన్ని పట్టించుకునే నాథుడే లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.వంతెన కృంగిపోవడంతో సుమారు 16 గ్రామాల ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందన్నారు.ముఖ్యంగా విద్యార్థులు,సంబంధిత గ్రామాల రైతులు,ఆసుపత్రులకు వెళ్లే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.గత,ప్రస్తుత ప్రభుత్వాల హయాంలో వంతెన నిర్మాణానికి డీపీఆర్ రూపొందిస్తామని హామీలు ఇస్తూ కాలయాపన చేశారే తప్ప నిర్మాణ పనులు చేపట్టలేదని విమర్శించారు.వంతెన పరిస్థితిని పలువురు జిల్లా కలెక్టర్లు,ప్రజాప్రతినిధులు పరిశీలించడం మినహా సమస్య పరిష్కారానికి శాశ్వత చర్యలు తీసుకోలేదన్నారు.తక్షణమే అప్పన్నపాలెం వంతెన నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సంబంధిత గ్రామాల ప్రజలను సమీకరించి ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ భారత్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడిశెట్టి వీరబాబు, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ అనసూరి నాగేశ్వరరావు, ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సభ్యులు సాదే సహదేవుడు, ఏలేశ్వరం పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ డివివి సత్యనారాయణ, వైయస్సార్సీపి నాయకుడు దేగల చంద్రమౌళి, వైసిపి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రాచర్ల రమేష్,జోసెఫ్ ఆంద్రూస్ తో పాటు పలు గ్రామాల ప్రజలు,యువత,మహిళలు పాల్గొన్నారు.

# కత్తిపూడి లో కళ్యాణ మండపం స్థలాన్ని పరిశీలించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే సత్యప్రభ...






**ఎంపీ,ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన వెన్నా శివ,మేడిశెట్టి బాబీ....**

**ఎంపీ లాడ్స్ నిధులతో కళ్యాణ మండపం నిర్మాణానికి స్థల పరిశీలన**

**శంఖవరం పెన్ పవర్ ఆగస్టు 26:-** ఎంపీ లాడ్స్ నిధులతో కత్తిపూడిలో కళ్యాణ మండపం నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబుతో కలిసి పరిశీలించారు. కళ్యాణ మండపం నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. కత్తిపూడికి విచ్చేసిన నాయకులకు రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ,జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శరభవరం, లింగంపర్తి గ్రామాల్లో కూడా ఎంపీ లాడ్స్ నిధులతో కళ్యాణ మండపాల నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో లింగంపర్తి, ధర్మవరం, కత్తిపూడి సొసైటీ చైర్మన్లు పెంటకోట మోహన్,దాసం శేషారావు,గాబు కృష్ణమూర్తి, తుని జోన్ ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం,శంఖవరం మండల జనసేన అధ్యక్షులు గాబు సుభాష్,మాజీ ఎంపీటీసీలు సాదనాల లక్ష్మిబాబు, కంచిబోయిన శ్రీను,కూటమి నాయకులు కేళంగి జన, కొయ్యా రమణ,రౌతు శివ,గాబు శివ, కీర్తి కుమార్, నాయుడు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.




# రైతుల కష్టాలు తీర్చిన చిన్నబాబు





- **దేవాదాయ భూములకు రూ.6 లక్షలతో మూడు బోర్లు ఏర్పాటు.**
- **24 ఎకరాల సాగుభూమికి తీరిన సాగునీటి కష్టం.**
- **రైతుల సమస్యకు స్పందించి చొరవ చూపిన చిన్నబాబుకు ఘన సత్కారం.**

**ఆలమూరు, పెన్ పవర్, ఆగస్టు 26:**ఆలమూరు మండలం పెనికేరు గ్రామంలోని శ్రీ ఇష్టకాంతేశ్వర స్వామి, శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవాలయాలకు చెందిన 24 ఎకరాల సాగుభూమిలో ఏళ్ల తరబడి కొనసాగుతున్న సాగునీటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. ఈ భూములను వేలం ద్వారా దక్కించుకున్న కౌలు రైతులు దేవాలయాలకు కౌలు చెల్లిస్తూ సాగు చేస్తున్నారు. అయితే సరైన సాగునీటి సౌకర్యం లేకపోవడంతో పంటల సాగులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గ్రామంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈదర చిన్నబాబు దృష్టికి తీసుకెళ్లారు. రైతుల సమస్యపై స్పందించిన చిన్నబాబు ఆలయ అధికారులు, ట్రస్ట్‌బోర్డు సభ్యులు, కౌలు రైతులు,గ్రామంలోని వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. సాగుభూమికి శాశ్వతంగా నీటి సౌకర్యం కల్పించేందుకు మూడు బోర్లు ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ నిర్ణయం మేరకు చిన్నబాబు, దేవస్థానం సంయుక్త సహకారంతో మూడు బోర్లను ఏర్పాటు చేశారు. బోర్ల ఏర్పాటుకు సుమారు రూ.6 లక్షల వరకు ఖర్చయిందని ఆలయాల ఈవో ఎం.ఎస్.ఆర్.కృష్ణ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన బోర్లను ఈదర చిన్నబాబు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. దీంతో సాగునీటి కోసం ఎదురుచూస్తున్న కౌలు రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. అలాగే బోర్ల మోటార్లకు విద్యుత్ లైన్ ఏర్పాటు చేసేందుకు జొన్నాడ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాడి శ్రీనివాస్‌రెడ్డి సహకారం అందించారు. రైతుల సాగునీటి సమస్య పరిష్కారానికి సహకరించిన చిన్నబాబుకు కౌలు రైతులు సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. విద్యుత్ లైన్ ఏర్పాటుకు సహకరించిన తాడి శ్రీనివాస్‌రెడ్డిని కూడా సాలువ కప్పి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఏళ్ల తరబడి వేధిస్తున్న సాగునీటి సమస్యను తమ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించి పరిష్కారం చూపిన చిన్నబాబును రైతులు ప్రశంసలతో ముంచెత్తారు. ఇకపై సాగునీటి ఇబ్బందులు ఉండవని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ సమస్య పరిష్కారానికి చొరవ చూపి ఆర్థిక సహకారం అందించిన చిన్నబాబుకు కౌలు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఇష్టకాంతేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ కాంద్రేగుల శ్రీనివాస్, శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయ చైర్మన్ కోన వేగ్రస్, పెనికేరు సొసైటీ అధ్యక్షులు మేకా రాంబాబు, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు గొడవర్తి సూర్యభాస్కరరావు, మనగల రమణ, గుడాల ప్రభాకర్, కొమ్ము నారాయుడు, గొడవర్తి వెంకన్న, గుత్తుల శ్రీకృష్ణ, కుడుపూడి కొండ, సలాది రాజు, కోన గోవిందు, దాసరి సందీప్, పలువురు నాయకులు, కార్యకర్తలు, కౌలు రైతులు పాల్గొన్నారు.

## పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించిన ఈదర చిన్నబాబు



**ఆలమూరు, పెన్ పవర్, ఆగస్టు 26:**ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వెంకటేశ్వర సంస్థల అధినేత ఈదర చిన్నబాబు బుధవారం పరామర్శించారు. ఇటీవల పాముకాటుకు గురై మృతి చెందిన కర్రీ సుబ్బులక్ష్మి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. అలాగే గుండెపోటుతో మృతి చెందిన రావూరి వీర్రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులకు చిన్నబాబు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆపద సమయంలో కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. చిన్నబాబు వెంట పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# దొంగే దొంగ అన్న చందంగా జగన్ తీరు



**ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 26**: స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేట ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి నిన్న ప్రెస్ మీట్ లో మాట్లాడిన తీరు దొంగే దొంగ దొంగ అన్నట్టుగా ఉందని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎలా జరిగాయో ప్రజలందరూ ప్రత్యక్షంగా చూశారని అన్నారు. నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం, వేసిన నామినేషన్లను బెదిరించి, కిడ్నాప్ లు చేసి విత్ డ్రా చేయించడం అందరం చూశామని అన్నారు. ఈ రోజు జగన్ ఎన్నికలు పారదర్శకంగా జరిగితే మనదే విజయం అంటూనే, రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీలో అభ్యర్థులను నిలబెట్టకపోయినా, సరిగా పని చేయకపోయినా 2029 ఎన్నికల్లో ఇన్ చార్జ్ లుగా ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థులకు సీట్లు ఇవ్వనని చెప్పడం ఆయన నియంతృత్వానికి నిదర్శనమని అన్నారు. అందుకే ప్రజలు గత ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని అన్నారు. ఈ రోజు ఒక టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా నీకు నేను సవాల్ విసురుతున్నా, ఎక్కడా నీలాగా పోలీస్ యంత్రాంగాన్ని, ప్రభుత్వ యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని నామినేషన్ వేయకుండా అడ్డుకోమని, పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజాస్వామ్యం పైన, సెక్యులరిజం పైన నమ్మకం ఉన్న వ్యక్తి అని అన్నారు. జగన్ పరామర్శల పేరుతో రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తున్నాడని, బాధితులను పరామర్శించడం కాకుండా రౌడీలను, గుండాలను, బాధితులను ఇబ్బందులకు గురి చేసిన వారిని పరామర్శిస్తూ వైసీపీ గుండాలతో విధ్వంసం సృష్టిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అనేకమంది సీనియర్లు నీతో తిరుగుతూ వారి భవిష్యత్తును, వారి చరిత్రను సర్వనాశనం చేసుకుంటున్నారని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవాలు జరిగితే ప్రభుత్వాలు ఆ గ్రామాలకు నజరానా ఇచ్చి అభివృద్ధికి సహకరిస్తున్నాయని, దానిని కూడా జగన్ వ్యతిరేకిస్తున్నాడని అన్నారు. నీకు అంతగా పోటీలు పెట్టాలని ఉంటే నువ్వు కొట్టేసిన 43 వేల కోట్లలో కొంత సొమ్ము గ్రామాలకు ఇచ్చి అభివృద్ధి చెయ్యాలని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతాయని, జగన్ కనే పగటి కలలు నిజం కావని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో ఏకగ్రీవమైన గ్రామాలకు చిన్న గ్రామాలకు ఐదు లక్షలు, పెద్ద గ్రామాలకు పది లక్షలు ఇస్తామని అన్నారు. స్థానిక సంస్థల్లో అన్ని వర్గాలకు న్యాయం చేయాలని, మహిళలకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలను కూడా రాజకీయం చేస్తున్న ఘనుడు జగన్ అని అన్నారు. మన ప్రాంతంలో సాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, నాండ్ల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 26:** మానవసేవే మాధవసేవగా భావించి అనేక సేవా కార్యక్రమాలు అందించిన అమృతమూర్తి, దయామయి మదర్ థెరిస్సా జయంతి వేడుకలు వాకర్స్ హెల్త్ క్లబ్ జగ్గంపేట ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మదర్ థెరిస్సా సేవలను స్ఫూర్తిగా తీసుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగ్గంపేట వాకర్స్ క్లబ్ ఫౌండర్, మాజీ జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు( కొండబాబు) మాట్లాడుతూ మానవతా మూర్తి, మానవసేవే మాధవసేవగా భావించే మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా ఒక పవిత్రమైన సేవా కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో వెత్స నాగసత్య, ఎం సురేష్, చంద్రమౌళి వెంకట శాస్త్రి, రాజేష్ పొట్టి రాజేష్, వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో ఘనంగా నూతన శ్రీ వరసిద్ధి గణపతి ఆలయ ప్రారంభోత్సవం.

- **ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం.**





**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 26:** స్థానిక కాలేజీ రోడ్లో నూతనంగా నిర్మించబడిన శ్రీ వరసిద్ధి గణపతి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని భక్తులు బుధవారం ఘనంగా నిర్వహించారు.

భక్తులు , దాతల సహాయ సహకారంతో నూతనంగా ఆలయాన్ని నిర్మించారు. బుధవారం చతుర్దశి సందర్భంగా ప్రఖ్యాతిగాంచిన సిద్ధాంతులతో, వేదమంత్రాల తో యాగము జరిపించి, వరసిద్ధి గణపతి ప్రాణ ప్రతిష్టను జరిపించి, ఆలయ ప్రారంభోత్సవం చేసినారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ భారీ అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు, దాతలు మాత్రమే కాకుండా చుట్టుపక్కల గ్రామ ప్రాంతాల ప్రజలు తరలివచ్చి శ్రీ వరసిద్ధి గణపతి వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గూడవల్లి అర్జున్ రావు, యామన శ్రీనివాస్, కిలాడి శ్రీనివాసరావు, కల్లేపల్లి విగ్నేష్, ఇజనగిరి సాగర్ రావు, గుసిడి శివ, ఆకాశపు బుల్లియ్య, గూడవల్లి గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగేళ్ల క్రితం నమోదైన మహిళ అదృశ్యం కేసును ఛేదించిన కాకినాడ జిల్లా పోలీసులు




**కాకినాడ పెన్ పవర్, ఆగస్టు 26:** నాలుగేళ్ల క్రితం నమోదైన మహిళ అదృశ్యం కేసును ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఛేదించి, అదృశ్యమైన మహిళను గుర్తించి కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించినట్లు కాకినాడ జిల్లా పోలీసులు తెలిపారు.కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్,ఆదేశాల మేరకు, పెద్దాపురం డీఎస్పీ ఏ.బి.జి.తిలక్ మార్గదర్శకత్వంలో,తుని రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. చెన్నకేశవరావు పర్యవేక్షణలో కోటనందూరు ఎస్సై టి.రామకృష్ణ మరియు సిబ్బంది ఈ కేసుపై ప్రత్యేక దృష్టి సారించారు.పోలీసుల వివరాల ప్రకారం.. 2022 ఆగస్టు 9న బంగారు పెద తాతీలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోటనందూరు పోలీస్‌స్టేషన్‌లో క్రైం నంబర్ 135/2022 కింద మహిళ అదృశ్యం కేసు నమోదైంది.రౌతులపూడి మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన సబ్బవరపు సీతాదేవి,భర్త గోవిందు, వయస్సు 32 సంవత్సరాలు అదృశ్యమైనట్లు ఫిర్యాదు అందడంతో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

కేసు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉండటంతో కోటనందూరు పోలీసులు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ ఆర్టిజిఎస్ 360లీ కెమెరా వ్యవస్థతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం,ఇతర సాంకేతిక ఆధారాలను సమర్థవంతంగా వినియోగించారు.ఈ క్రమంలో అదృశ్యమైన మహిళ ఆచూకీని గుర్తించి, బుధవారం విజయవంతంగా ట్రేస్ చేశారు.అనంతరం అవసరమైన విచారణ పూర్తి చేసి,సీతాదేవిని ఫిర్యాదుదారుడు, కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించారు.నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న మహిళ అదృశ్యం కేసును ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి ఛేదించిన కోటనందూరు పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ అభినందించారు.

# సర్వమానవాళి శ్రేయస్సు కోసం కృషి చేసిన మహమ్మద్ ప్రవక్త



**కాకినాడ , పెన్ పవర్, ఆగస్టు 26:** సర్వమానవాళి శ్రేయస్సు, శాంతి స్థాపన కోసం కృషి చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త అని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినం మిలాద్–ఉన్–నబీ సందర్భంగా కాకినాడ నగరంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే కొండబాబు పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మసీదు ఇమామ్‌ను శాలువాతో సత్కరించి, ముస్లిం సోదరులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాటివారి పట్ల ప్రేమ, దయ, కరుణ కలిగి ఉంటూ శాంతియుత సమాజ నిర్మాణానికి మహమ్మద్ ప్రవక్త తన జీవితాంతం కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన బోధనలు మానవాళికి శాంతి, సోదరభావం, పరస్పర గౌరవం వంటి విలువలను చాటిచెబుతున్నాయని అన్నారు. మిలాద్–ఉన్–నబీ పర్వదినాన్ని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం అభినందనీయమని కొండబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. ఖాన్, ఎం.ఏ.తాజుద్దీన్, ఎస్.కె. రహీమ్, ఎం.డి. అన్సర్,సయిద్ అలీ, అన్వర్, ఖాదర్ అలీ ఖాన్,సాయిద్,కరీముల్లా, ఫసల్,జమీల్,బాషా తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 26:** జగ్గంపేటలో ముస్లింలు మిలాద్ ఉన్ నబీ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. జగ్గంపేట సున్ని జామియా మసీద్ దగ్గర నుండి పుర వీధుల్లో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు గఫూర్ మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త జన్మించి నేటికి 1500 సంవత్సరాలు పూర్తయిందని, అదే విధంగా మహ్మద్ ప్రవక్త ఇదే రోజు వివాహం చేసుకోవడం, అదే విధంగా మరణించడం కూడా ఇదే రోజు అని తెలిపారు. దేశ వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఈ వేడుకను ఘనంగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జీవియర్ కాంప్లెక్స్ వద్ద మండల టీడీపీ అధ్యక్షుడు జీను మణిబాబు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు బిస్కెట్లు, పండ్లు, డ్రింక్ లు పంపిణీ చేశారు. జగ్గంపేట సిఐ తిరుపతిరావు, ఎస్సై రఘునాథరావు మాట్లాడుతూ ముస్లిం మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ షేక్ అరీఫ్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ భాష, సెక్రటరీ షేక్ రెహమాన్, షేక్ సలీం, వర్క్ షాప్ బాబు, మహమ్మద్ అలీ, సయ్యద్ బాజీ, పెద్దకాజా, యమ్డి ఇబ్రహీం, షేక్ మొహిద్దీన్, ఎస్ కే వల్లి, యమ్ డి కాజా, యమ్ డి జాన్, అమీర్, షేక్ అలీషా, షేక్ మిరీషా, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు.






**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 26:** లయన్స్ క్లబ్ ఆఫ్ ఏలేశ్వరం బనానా ల్యాండ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు.మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో గల మదర్ తెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్ లో 150 పేషెంట్లకు పాలు ,రొట్టెలు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పూర రాజబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు గొల్లపూడి గణేష్, తుండూరి రాము, పెచ్చెట్టీ కృష్ణ, రౌతు సహదేవుడు, లయన్స్ జోన్ చైర్ పర్సన్ నాగేశ్వరరావు అనుసూరి, అలమండ దుర్గా ప్రసాద్, పూర అప్పన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడులో బిసివై పార్టీ ఇంచార్జ్ గొంప శివకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు..





**-వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం**

**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, ఆగస్టు, 26:** బీసీవై పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొంప శివకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు బుధవారం ప్రత్తిపాడు జాతీయ రహదారి పాదాలమ్మ గుడి సమీపంలో ఉన్న శారద వయోవృద్ధ నిలయంలో సామాజిక సేవా కార్యక్రమాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ వాసుల సమక్షంలో ఆయన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు అందుకున్నారు. అనంతరం వృద్ధులకు అన్నదానం నిర్వహించారు.

ఈ సందర్భంగా గొంప శివకుమార్ యాదవ్ మంగ దంపతులు మాట్లాడుతూ పుట్టినరోజు వ ఆడంబరాలకు దూరంగా వృద్ధుల నడుమ వేడుకలు జరుపుకోవడం, వారికి సేవ చేసి అన్నదానం చేయడం తనకు దక్కిన గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. సమాజంలో నిరుపేదలకు, వృద్ధులకు చేయూతనందించడమే నిజమైన తృప్తినిస్తుందని అన్నారు. అలాగే శివకుమార్ యాదవ్ స్వగ్రామైన లింగంపర్తి లో కూడా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ రాయవరం మాజీ సర్పంచ్ దేవర శ్రీను, సారిపల్లి రమేష్, కుండల శ్రీను, నాగళ్ళ శివనాగు, సానబోయిన కుశరాజు, నాగళ్ళ కుసరాజు, సాయి అభిమానులు పాల్గొన్నారు.

# చిర్రయానాంలో అనుమానాస్పద ఘటన.. పూజా సామాగ్రితో ఐదుగురు, మహిళ పట్టివేత

బాలికను తీసుకువచ్చారన్న స్థానికుల అనుమానం.. గ్రామంలో తీవ్ర కలకలం









**పెన్ పవర్, ప్రతినిధి(కాట్రేనికోన,) ఆగస్టు 26:** అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం చిర్రయానాం గ్రామంలో అనుమానాస్పద ఘటన కలకలం రేపింది. సముద్రతీరంలోని దట్టమైన పొదల్లో రాత్రివేళ కొందరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుండటాన్ని గమనించిన స్థానికులు అప్రమత్తమయ్యారు. వెంటనే అక్కడికి చేరుకుని ఐదుగురు వ్యక్తులతో పాటు ఓ మహిళను పట్టుకుని పోలీసులకు అప్పగించినట్లు సమాచారం.

సంఘటనా స్థలంలో పూజా సామాగ్రి కనిపించడంతో గ్రామస్థుల్లో ఆందోళన నెలకొంది. ఇదిలా ఉండగా, మరికొందరు వ్యక్తులు తమ వెంట ఓ బాలికను కూడా తీసుకువచ్చినట్లు, స్థానికులు అక్కడికి చేరుకోవడంతో బాలికను తీసుకుని వారు అక్కడి నుంచి పరారైనట్లు గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

దీంతో అసలు ఆ వ్యక్తులు సముద్రతీరంలోని నిర్మానుష్య ప్రాంతానికి ఎందుకు వచ్చారు? పూజా సామాగ్రి అక్కడ ఎందుకు ఉంచారు? బాలికను అక్కడికి తీసుకువచ్చారా? లేక ఈ ఘటనకు మరేదైనా కారణం ఉందా? అనే ప్రశ్నలు స్థానికుల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.

పూజా సామాగ్రి లభించిన నేపథ్యంలో క్షుద్రపూజలకు సంబంధించిన వ్యవహారమా? లేక మరేదైనా కారణంతో అక్కడికి చేరుకున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఘటనకు సంబంధించి పూర్తి వాస్తవాలు పోలీసుల దర్యాప్తులోనే తేలాల్సి ఉంది.

పట్టుబడిన వ్యక్తులను పోలీసులు విచారిస్తూ, వారి రాకకు గల కారణాలు, బాలికకు సంబంధించిన అంశం, సంఘటనా స్థలంలో లభించిన పూజా సామాగ్రి తదితర వివరాలపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. బాలికను ఎవరైనా తీసుకువచ్చారా? ఆమె పరిస్థితి ఏమిటి? అనే అంశాలపై కూడా పోలీసులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని గ్రామస్థులు కోరుతున్నారు.


# శ్రీ పైడితల్లి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలి.



**–జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్.**

**కిర్లంపూడి, పెన్ పవర్, ఆగస్టు 26:** శ్రీ పైడితల్లి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపైనా మెండుగా ఉండాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్షనేత తోట నవీన్ అన్నారు. కిర్లంపూడి మండలం జగపతినగరంలో గ్రామంలో వేంచేసియున్న శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలను బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ జాతర మహోత్సవాలను పురస్కరించుకుని అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని బోనాలు సమర్పించారు.ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి తోట నవీన్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు గ్రామస్తులు అందరిపైనా మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కొడేల నల్లబ్బాయి,ఆడారి నానాజీ, లక్కోజు కోటి, పలువురు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు.ఈ ఉత్సవాలకు చిల్లంగి, కిర్లంపూడి,జగపతినగరం గ్రామాల ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

# భర్తను సందికాలుపాత్రంతో కొట్టి హతమార్చిన భార్య







**రామచంద్రపురంలో సంచలనం.. భార్యపై హత్య కేసు నమోదు**

**దంపతుల మధ్య కొంతకాలంగా గొడవలు.. భర్త అనుమానమే హత్యకు కారణమా?**

**పెన్ పవర్ ప్రతినిధి(రామచంద్రపురం) ఆగస్టు 26:** అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో దారుణ హత్య ఘటన సంచలనం రేపింది. భార్య చేతిలో భర్త దారుణ హత్యకు గురయ్యాడు. రామచంద్రపురానికి చెందిన తంగేటి ఎల్లారావు (46)ను అతని భార్య తంగేటి ఉమాదేవి సందికాలుపాత్రంతో కొట్టి హతమార్చినట్లు పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు.

పోలీసుల వివరాల ప్రకారం.. ఎల్లారావు మొదటి భార్య సుమారు 15 ఏళ్ల క్రితం మృతి చెందడంతో ఉమాదేవిని రెండో వివాహం చేసుకున్నాడు. ప్రస్తుతం వీరిద్దరూ రామచంద్రపురంలో అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. వృత్తిరీత్యా వంట పనులు చేసుకుంటూ ఎల్లారావు జీవనం సాగిస్తున్నాడు.

కొంతకాలంగా భార్య ఉమాదేవిపై అనుమానంతో ఎల్లారావు తరచూ గొడవపడేవాడని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 25న మద్యం సేవించి ఇంటికి వచ్చిన ఎల్లారావు భార్యతో ఘర్షణకు దిగినట్లు సమాచారం. మాటామాటా పెరగడంతో ఆగ్రహానికి గురైన ఉమాదేవి సందికాలుపాత్రంతో భర్తపై దాడి చేసినట్లు పోలీసులు చెబుతున్నారు. తీవ్రంగా గాయపడిన ఎల్లారావు మృతి చెందినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.

ఈ ఘటనపై మృతుడి సోదరుడు తంగేటి సూరిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామచంద్రపురం పోలీసులు ఉమాదేవిపై బీఎన్ఎస్ సెక్షన్ 103(1) కింద హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అయితే ఎల్లారావు హత్యలో ఉమాదేవితో పాటు మరెవరైనా ప్రమేయం ఉందా? అనే కోణంలోనూ పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఘటనకు దారితీసిన పూర్తి కారణాలు, హత్య జరిగిన తీరుపై పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు.

మృతదేహాన్ని ఎల్లారావు తల్లి తన ఇంటి వద్దకు తీసుకెళ్లిన నేపథ్యంలో పోలీసులు మృతదేహాన్ని ఫ్రీజర్‌లో భద్రపరిచి, క్లూస్ టీమ్‌కు సమాచారం అందించారు. సంఘటనా స్థలంలో ఆధారాల సేకరణతో పాటు నిందితురాలిని విచారిస్తూ పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి రావాల్సి ఉంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# బెజవాడ బరిలో వారసులు

**విజయవాడ, ఆగస్టు 26, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి క్రమంగా పెరుగుతోంది. అధికార కూటమిలోని తెలుగుదేశం పార్టీ, జనసేన , భారతీయ జనతా పార్టీ తమ తమ వ్యూహాలతో ఎన్నికల సన్నాహకాల్లో నిమగ్నమవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో మండల పరిషత్, జిల్లా పరిషత్ పదవులతో పాటు పట్టణ ప్రాంతాల్లో మేయర్, చైర్‌పర్సన్ స్థానాలపై రాజకీయ పార్టీల దృష్టి ఎక్కువగా ఉంది. ముఖ్యంగా రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో మేయర్ పీఠాన్ని ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు.ఈ క్రమంలో విజయవాడ మేయర్ పదవికి ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. రాష్ట్ర రాజకీయాల్లో విజయవాడకు ఉన్న ప్రాముఖ్యత, అమరావతి కి సమీపంలో ఉండటం, నగరంలో ఉన్న రాజకీయ చైతన్యం కారణంగా ఇక్కడి మేయర్ స్థానం కోసం పోటీ తీవ్రంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయవాడ మేయర్ పీఠాన్ని దక్కించుకుంది. అయితే ఈసారి పరిస్థితిని తమకు అనుకూలంగా మార్చుకుని నగర పాలనపై పట్టు సాధించాలని టీడీపీ భావిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.మేయర్ పదవి కోసం టీడీపీలో ఇప్పటికే పలువురు ఆశావహులు తమ ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. ఇందులో రాజకీయ కుటుంబాలకు చెందిన వారసుల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి వరుసగా విజయం సాధించిన ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు కుటుంబం నుంచి కూడా ఒక పేరు చర్చకు వస్తోంది. తన కుమారుడిని

రాజకీయాల్లోకి తీసుకురావడానికి మేయర్ పదవి మంచి వేదికగా ఉంటుందని బోండా ఉమ భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఇటీవల బోండా కుమారుడు రాజకీయ అంశాలపై స్పందిస్తూ మీడియా ముందుకు రావడం కూడా ఈ ఊహాగానాలకు బలం ఇచ్చింది. దీంతో ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టే అవకాశం ఉందన్న చర్చ మొదలైంది. ముఖ్యంగా విజయవాడ మేయర్ ఎన్నికల్లో కాపు సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పించే అంశాన్ని టీడీపీ పరిశీలిస్తే, బోండా కుటుంబానికి అవకాశం దక్కవచ్చనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.మరోవైపు విజయవాడ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు ఉన్న వంగవీటి కుటుంబం ఎ) పేరు కూడా తెరపైకి వస్తోంది. వంగవీటి రంగా కుమార్తె ఆశా కిరణ్ కొంతకాలంగా రాజకీయంగా చురుకుగా వ్యవహరిస్తున్నారు. గతంలో విశాఖపట్నంలో నిర్వహించిన రంగానాడు కార్యక్రమం ద్వారా ఆమె రాజకీయంగా చర్చలోకి వచ్చారు. ఆమె జనసేన వైపు వెళ్తారనే ప్రచారం కూడా గతంలో జరిగింది.అయితే ఇప్పుడు ఆశా కిరణ్‌ను టీడీపీలోకి తీసుకువచ్చి విజయవాడ మేయర్ అభ్యర్థిగా

నిలబెట్టే ఆలోచన ఉందన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది. వంగవీటి కుటుంబానికి ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు కాపు సామాజిక వర్గాన్ని మరింత దగ్గర చేసుకునే వ్యూహంలో భాగంగా దీనిని చూడవచ్చని విశ్లేషణలు సాగుతున్నాయి. ఇప్పటికే వంగవీటి రాధాకృష్ణ టీడీపీలో కొనసాగుతున్నారు.మేయర్ పీఠం కోసం పోటీ పడుతున్న పేర్లు,

సామాజిక సమీకరణాలు, రాజకీయ వారసుల ప్రవేశం వంటి అంశాలు ఎన్నికల సమయానికి మరింత స్పష్టత పొందే అవకాశం ఉంది. చివరకు పార్టీ అధిష్ఠానం ఎవరిని ఎంపిక చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. విజయవాడ మేయర్ ఎన్నిక కేవలం ఒక నగర పాలక సంస్థ పోరుగా కాకుండా రాష్ట్ర రాజకీయాల్లో ప్రభావం చూపించే పోటీగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఉద్యోగ సంఘాల మధ్య ఆధిపత్య పోరు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పోరాడాల్సిన సంఘాల్లో అంతర్గత ఆధిపత్య పోరు తారస్థాయికి చేరింది. ఉద్యోగ వర్గాల్లో బలమైన పట్టు కోసం ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపర్తి విద్యాసాగర్ మధ్య తీవ్రమైన పోటీ వాతావరణం నెలకొంది. పెండింగ్ డీఏలు , పే రివిజన్ కమిషన్ నియామకం, పాత పెన్షన్ స్కీమ్ , పెండింగ్ బిల్లుల విడుదలకు సంబంధించి ప్రభుత్వంపై పోటాపోటీగా ప్రకటనలు గుప్పిస్తూ ఇరు నేతలు మీడియా వేదికగా బలప్రదర్శనకు దిగుతున్నారు. ఉద్యోగుల పక్షాన తామే అసలైన గొంతుకగా నిలుస్తున్నామనే ముద్ర వేయించుకునేందుకు సాగుతున్న ఈ ప్రయత్నం సంఘాల మధ్య ఐక్యతను దెబ్బతీస్తోంది.క్షేత్రస్థాయిలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కంటే సంఘాల రాజకీయ మైలేజీకే నేతలు ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ముందు విడివిడిగా వినతిపత్రాలు సమర్పించడం, విడివిడిగానే ఆందోళన కార్యక్రమాలకు పిలుపునివ్వడం ద్వారా ఉద్యోగులను రెండు వర్గాలుగా విభజిస్తున్నారనే అసంతృప్తి వ్యక్తమవుతోంది. 12వ పీఆర్సీ కమిషన్ చైర్మన్ నియామకం, డీఏ బకాయిలపై ఎవరు ముందుగా ప్రభుత్వాన్ని ఒప్పించారనే క్రెడిట్ కొట్టేయడమే లక్ష్యంగా ఇరు వర్గాలు పావులు కదుపుతున్నాయి. ప్రభుత్వ పెద్దలతో ఎవరు సన్నిహితంగా ఉంటూ ఉద్యోగుల పనులు చేయిస్తారనే పోటీ కూడా వీరి ఆధిపత్య సమరానికి మరింత ఆజ్యం పోస్తోంది.ఈ నాయకుల వ్యక్తిగత ప్రతిష్ట, అంతర్గత రాజకీయాల కారణంగా అసలు ఉద్యోగుల ప్రయోజనాలు గాల్లో దీపంలా మారుతున్నాయి. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఆయా సమయాల్లో ప్రభుత్వానికి అనుకూలంగానో లేదా ఉద్యమాలను నీరుగార్చేలానో వ్యవహరించారనే ఆరోపణలు ఇప్పటికే ఇరు నేతలపై ఉన్నాయి. గతంలో ఉమ్మడి పోరాటాలతో ప్రభుత్వాలను కదిలించిన చరిత్ర కలిగిన ఉద్యోగ సంఘాలు, నేడు కేవలం నాయకుల ఉనికి, భవిష్యత్ రాజకీయ ఆకాంక్షల కోసం వేర్వేరు కుంపట్లు పెట్టుకోవడం సాధారణ ఉద్యోగుల్లో తీవ్ర నిరాశను నింపుతోంది.ఒకే డిమాండ్ కోసం విడివిడిగా ఉద్యమాలు చేయడం వల్ల ప్రభుత్వానికి సాకులు చెప్పుకునే అవకాశం దక్కుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. నాయకులు తమ వ్యక్తిగత రాజకీయాలను, ఆధిపత్య పోరును పక్కన పెట్టి ఐక్య కార్యాచరణతో ముందుకు రాకపోతే ఉద్యోగుల హక్కులు సాధించుకోవడం మరింత క్లిష్టంగా మారుతుందని ఉద్యోగ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం వైసీపీ హయాంలో ఉద్యోగ సంఘాలు చేసిన విన్యాసాలను చూసిన తర్వాత అసలు వారి డిమాండ్లను పట్టించుకోవడం లేదు. తాము చేయాలనుకున్నదే చేస్తోంది.

## టీడీపీ సోషల్ మీడియా టాస్క్ టార్గెట్ జెన్ జీ, ఆల్ఫా


**ఒంగోలు, ఆగస్టు 26, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ పాలనతో పాటు ప్రజలతో సమాచార సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై దృష్టి పెట్టారు. ముఖ్యంగా యువతను చేరుకోవడానికి సోషల్ మీడియాను సమర్థంగా ఉపయోగించుకోవాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు సూచించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం యువతలో వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్ వంటి డిజిటల్ వేదికలకు ఉన్న ఆదరణను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వారికి చేరువ చేయాలన్నది ఆయన ఆలోచనగా కనిపిస్తోంది.ఇటీవలి కాలంలో రాజకీయ పార్టీలకు సోషల్ మీడియా ఎంత కీలకంగా మారిందో పలు పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ముఖ్యంగా యువతలో రాజకీయ చర్చలు ఎక్కువగా డిజిటల్ వేదికలపైనే జరుగుతున్నాయి. ఒక అంశంపై ప్రజాభిప్రాయాన్ని వేగంగా ప్రభావితం చేయడంతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలను నేరుగా ప్రజలకు వివరించేందుకు కూడా సోషల్ మీడియా ఉపయోగపడుతోంది. ఈ మార్పును గుర్తించిన బీజేపీ కూడా డిజిటల్ ప్రచారంపై ప్రత్యేకంగా దృష్టి పెడుతోంది.ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోనూ కూటమి ప్రభుత్వం సోషల్ మీడియా వ్యవస్థను మరింత చురుగ్గా మార్చాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో కొంతమంది మంత్రుల డిజిటల్ కార్యకలాపాలపై చంద్రబాబు వివరాలు తెలుసుకున్నట్లు తెలుస్తోంది. నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వంగలపూడి అనిత , ఫరూక్ , కొండపల్లి శ్రీనివాస్ (తదితరులు తమ కార్యక్రమాలు, ప్రజా సంబంధిత విషయాలను సోషల్ మీడియా ద్వారా పంచుకుంటున్నారని చర్చ జరిగింది.అయితే ఇంతటితో సరిపోదని చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. ప్రతి మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ తమ నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ప్రజలతో నిర్వహిస్తున్న సమావేశాలు, సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను డిజిటల్ మాధ్యమాల ద్వారా వివరించాలని సూచించినట్లు తెలుస్తోంది. ఒకే వేదికకు పరిమితం కాకుండా ప్రజలు ఎక్కువగా ఉపయోగించే అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన చెప్పినట్లు సమాచారం.ముఖ్యంగా వచ్చే రెండేళ్లలో యువ ఓటర్ల ప్రాధాన్యం మరింత పెరగనుందని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. యువతకు ప్రభుత్వం ఏం చేస్తోంది, ఉపాధి, విద్య, పరిశ్రమలు, సాంకేతిక రంగాల్లో ఎలాంటి అవకాశాలు కల్పిస్తోంది అనే విషయాలను వారికి సులభంగా అర్థమయ్యే విధంగా చెప్పాల్సిన అవసరం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన 'జగన్ 2.0' యాప్ కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. డిజిటల్ వేదికల ద్వారా ప్రజలతో నిరంతర సంబంధం కొనసాగించే విషయంలో రాజకీయ నాయకులు మరింత ముందుండాలని చంద్రబాబు సూచించినట్లు తెలుస్తోంది. ప్రజలు ప్రశ్నిస్తే స్పందించడం, సమస్యలను గుర్తించి పరిష్కరించడం, చేసిన పనులను పారదర్శకంగా వివరించడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది.అయితే సోషల్ మీడియాపైనే పూర్తిగా ఆధారపడకుండా ప్రధాన మీడియాకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రబాబు సూచించినట్లు సమాచారం. టెలివిజన్, పత్రికలు, డిజిటల్ మీడియా, సోషల్ మీడియా.. అన్ని వేదికలను సమన్వయంతో ఉపయోగించినప్పుడే ప్రభుత్వ సందేశం విస్తృతంగా ప్రజల్లోకి వెళ్తుందని భావిస్తున్నారు. మొత్తంగా కూటమి ప్రభుత్వం డిజిటల్ కమ్యూనికేషన్‌ను మరింత బలోపేతం చేసి యువతతో ప్రత్యక్ష సంబంధం పెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది

## జోగి ఫ్యామిలీ అడ్డంగా బుక్...

**విజయవాడ, ఆగస్టు 26, పెన్ పవర్:** మాజీ మంత్రి జోగి రమేష్ తన కుటుంబాన్ని రాజకీయాల కోసం వీధిన పడేసారని ఆవేదన వ్యక్తం చేశారు. తన కోడలిని కుమార్తె కంటే బాగా చూసుకున్నానని ప్రకటించారు. ఇదంతా కల్పితం మాత్రమేనని.. దీని వెనుక చంద్రబాబు, లోకేష్, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఉన్నారని.. పెద్ద పెద్ద వారి కుటుంబాల్లోనే వివాదాలు ఉన్నాయని.. తన కుటుంబంలో కేవలం తన కుమారుడు, కోడలి మధ్య విభేదాలు మాత్రమేనని.. తమ కోడలి ఫిర్యాదు కంటే ముందే తాము విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు నిన్ననే జోగి రమేష్ మీడియా ముఖంగా ప్రకటన చేశారు. నెల రోజులుగా క్షోభ అనుభవిస్తున్నామని చెప్పుకొచ్చారు. అయితే ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ జోగి రమేష్ కోడలు మేఘన, ఆమె తండ్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా ముందుకు వచ్చి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించే ప్రయత్నం చేశారు.తనకు అత్తవారింట్లో ఎదురైన పరిణామాల గురించి వివరిస్తూ కన్నీటి పర్యంతం అయ్యారు మేఘన. సంసారానికి పనికిరాని లోపం కొడుకు జోగి రాజీవ్ కు ఉందని తెలిసి.. కేవలం పరువు, భారీ కట్నం కోసమే తమకు అబద్ధాలు చెప్పి మోసపూరితంగా పెళ్లి చేస్తారని మేఘన కుండబద్దలు కొట్టారు. మరింత అదనపు కట్నం తెస్తేనే నీ నీ భర్తకు ఫీలింగ్స్ వస్తాయి.. నువ్వు సంతోషంగా ఉంటావు అంటూ జోగి రమేష్ భార్య శకుంతల తనను చిత్రహింసలకు గురి చేసిందని మేఘన చెప్పారు. బయట సమాజానికి హిందూ సంప్రదాయ కుటుంబం గా బిల్డప్ ఇచ్చే జోగి రమేష్ ఇంట్లో.. అసలు స్వరూపం వేరని.. వారిది పక్కా క్రిస్టియన్ కుటుంబమని మేఘన ఆధారాలతో సహా బయటపెట్టారు.కొత్తగా అత్తవారింట్లో అడుగుపెట్టిన తనకు పూజ చేసేందుకు ప్రత్యేకమైన గది కూడా లేదని.. తాను హిందూ దేవుళ్ళ ఫోటోలు పెట్టి పూజలు చేస్తుంటే అడ్డుకునేవారని కొచ్చారు. హారతి పళ్లాలు, అగరబత్తులను నేలకేసి కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ అత్త హిందూ దేవుళ్లను అసభ్యంగా దూషిస్తూ.. బలవంతంగా మతం మార్చేందుకు విపరీతంగా ఒత్తిడి చేశారని ఆరోపించారు. పెళ్లయిన కేవలం రెండు నెలలకి తనను వదిలించుకునే కుట్రతో జోగి రాజీవ్ కోర్టులో రహస్యంగా పిటిషన్ దాఖలు చేశాడు అన్న సంచలన విషయాన్ని కూడా ఆమె వెల్లడించారు. వివాహ సమయంలో కేజీన్నర బంగారం, కోట్లాది రూపాయల ఆస్తులు ఇచ్చినా.. తమ కుమార్తెను అంతమొందించేందుకు ప్రయత్నించారని మేఘన తండ్రి మీడియా ముందు కన్నీటి పర్యంతమవుతూ చెప్పారు.మరోవైపు న్యాయం కోసం తాము వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వాన్ని కలిశామని కూడా చెప్పుకొచ్చారు. జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు ప్రయత్నం చేస్తే ఆయన పెద్దగా ఆసక్తి చూపలేదని చెప్పారు. సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసి పరిస్థితిని వివరిస్తే ఆయన సమస్యను పరిష్కరించడం మానేసి కాలయాపన చేస్తూ రాజీ కుట్రలకు పాల్పడ్డారు. అన్ని దారులు మూసుకుపోవడంతో.. గత్యంతరం లేక స్థానిక ఎమ్మెల్యే వద్దకు వెళ్లి న్యాయం చేయాలని వేడుకున్నామని.. జోగి రమేష్ తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు తమపై టిడిపి ముద్ర వేసి రాజకీయ రంగు పులిమారని మేఘన నిప్పులు చెరిగారు. అయితే ఇప్పుడు అసలు విషయం బయటకు రావడంతో జోగి రమేష్ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. జోగి రమేష్ ఫ్యామిలీ ది ఘోరమైన మోసం అని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు.

# కేరళలో ట్రీట్ మెంట్ కు పవన్... పొలిటికల్ స్టైల్ కు మారలేకపోతున్న జనసేనాని

**విజయవాడ, ఆగస్టు 26, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కల్యాణ్ కేబినెట్ సమావేశాలకు వరుసగా గైర్హాజరవుతుండటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి తర్వాత కేబినెట్‌లో కీలక స్థానం కలిగిన డిప్యూటీ సీఎం తరచూ సమావేశాలకు దూరంగా ఉండటం.. ప్రభుత్వ పరిపాలనపై, జనసేన పాత్రపై ప్రతిపక్షాలకు విమర్శలు చేసే అవకాశం కల్పిస్తోంది.పవన్ కల్యాణ్ గైర్హాజరీకి ప్రధాన కారణం ఆయన ఆరోగ్య పరిస్థితేనన్న చర్చ సాగుతోంది. గతంలో ఎదురైన గాయాలు, వెన్ను సంబంధిత సమస్యలు, అనారోగ్య సమస్యల కారణంగా ఆయనకు అప్పుడప్పుడు విశ్రాంతి అవసరమవుతోందని తెలుస్తోంది.రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత నిరంతర పర్యటనలు, ప్రజా కార్యక్రమాలు, అధికారిక సమీక్షలు, పార్టీ వ్యవహారాలతో పాటు దీక్షలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు కూడా ఆయనపై శారీరక ఒత్తిడిని పెంచుతున్నాయి.ఉప ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తికి ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ.. పాలనకు నిరంతర అందుబాటు కూడా కీలకమే. ముఖ్యంగా కేబినెట్ సమావేశాల్లో విధానపరమైన నిర్ణయాలు, శాఖలకు సంబంధించిన అంశాలపై చర్చలు జరుగుతాయి కాబట్టి గైర్హాజరు రాజకీయంగానూ ప్రాధాన్యత సంతరించుకుంటోంది.పవన్ కల్యాణ్ రాజకీయ బాధ్యతలతో పాటు గతంలో ఒప్పుకున్న సినిమాల షూటింగ్‌లను పూర్తి చేస్తున్నారు. దీంతో ఆయన షెడ్యూల్‌పై అదనపు ఒత్తిడి ఏర్పడుతోందన్న అభిప్రాయం ఉంది.ఒకవైపు సినిమా షూటింగ్‌లు, మరోవైపు మంత్రిగా పర్యటనలు, సమీక్షలు, పార్టీ కార్యక్రమాలు కొనసాగితే విశ్రాంతికి సమయం తగ్గిపోవడం సహజం. గతంలో సినిమా రంగంలో ఉన్న ఫ్లెక్సిబుల్ షెడ్యూల్‌కు భిన్నంగా.. ప్రభుత్వ వ్యవహారాల్లో నిర్ణీత సమయాల్లో అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంటుంది.ఇక్కడే పవన్‌కు అసలు సవాలు






ఎదురవుతోంది. సినిమా, రాజకీయాలు రెండింటినీ సమన్వయం చేయడం కంటే.. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పరిపాలనకు ప్రాధాన్యత ఇవ్వడం ఇప్పుడు మరింత అవసరం.పవన్ కల్యాణ్‌కు అప్పగించిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలతో నేరుగా సంబంధం ఉన్న కీలక శాఖలు. ఈ శాఖల్లో విధాన నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ నిరంతరం కొనసాగాల్సి ఉంటుంది.కేబినెట్ సమావేశాలకు వరుసగా దూరంగా ఉండటం వల్ల నిర్ణయ ప్రక్రియలో జనసేనకు సంబంధించిన రాజకీయ ప్రాధాన్యం తగ్గే అవకాశం ఉందనే చర్చ కూడా జరుగుతోంది. అయితే దీనిని పవన్ శాఖల పనితీరుతో నేరుగా ముడిపెట్టే ముందు.. ఆయన గైర్హాజరీకి ఉన్న వాస్తవ కారణాలు, శాఖల పనితీరు వంటి అంశాలను విడిగా చూడాల్సి ఉంటుంది.ఆరోగ్య సమస్యలు నిజంగా ఉంటే వాటి నుంచి పూర్తిగా కోలుకోవడం మొదటి ప్రాధాన్యత. అదే సమయంలో సినిమా కమిట్‌మెంట్లను ఒక దశలో ముగించి, రాజకీయ బాధ్యతలకు స్పష్టమైన సమయాన్ని కేటాయించడం అవసరం.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వంటి నిరంతరం పనిచేసే నాయకుడితో కలిసి ప్రభుత్వాన్ని నడిపిస్తున్న నేపథ్యంలో పవన్ తన పాత్రను మరింత స్పష్టంగా, నిరంతరంగా చూపించాల్సిన అవసరం ఉంది.కేబినెట్ సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరు కావడం, శాఖలపై ప్రత్యక్ష పర్యవేక్షణ పెంచడం, ప్రభుత్వ నిర్ణయాల్లో చురుకైన భాగస్వామ్యం చూపించడం ద్వారా ప్రస్తుతం వినిపిస్తున్న విమర్శలకు సమాధానం చెప్పవచ్చు.పవన్ కల్యాణ్‌కు ఇప్పుడు అసలు పరీక్ష రాజకీయ ప్రత్యర్థులను ఎదుర్కోవడం కాదు.. ఆరోగ్యం, సినిమా, ప్రభుత్వం అనే మూడు బాధ్యతల మధ్య సరైన సమతుల్యత సాధించడమే.

# ఎన్నికల కోసం... పార్టీల వ్యూహాలు

**నెల్లూరు, ఆగస్టు 26, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలవుతున్న వేళ ప్రధాన రాజకీయ పార్టీల వ్యూహాలు ఆసక్తిని పెంచుతున్నాయి. అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ జనసేన భారతీయ జనతా పార్టీ ఇప్పటికే ఎన్నికలపై దృష్టి పెట్టాయి. మూడు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని నడుపుతున్న నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లోనూ ఇదే సమన్వయాన్ని కొనసాగించాలని భావిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.సీట్ల పంపకమే ఇప్పుడు కూటమి లో ప్రధాన అంశంగా మారనుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో తమ బలాన్ని చాటుకున్న జనసేన, బీజేపీలు స్థానిక ఎన్నికల్లో ఎక్కువ స్థానాలను ఆశించడం సహజమే. అయితే నియోజకవర్గాలు, స్థానిక పరిస్థితులు, పార్టీకి ఉన్న బలం, అభ్యర్థుల సామర్థ్యం వంటి అంశాలను పరిశీలించి టీడీపీతో కలిసి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. డిమాండ్లు ఎన్ని ఉన్నా చివరికి మూడు పార్టీలు ఒకే తాటిపైకి వచ్చి ఎన్నికలను ఎదుర్కొంటాయని కూటమి నేతలు భావిస్తున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి విజయాన్ని దృష్టిలో పెట్టుకుంటే స్థానిక పోరు కూడా ప్రతిపక్షానికి పెద్ద సవాలుగా మారనుంది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కలిసి సాధించిన విజయం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పునకు కారణమైంది. ఇప్పుడు అదే ఐక్యతను గ్రామ స్థాయి నుంచి నగర స్థాయి వరకు కొనసాగించడం కూటమికి ముఖ్యమైన అంశంగా మారింది.మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఒంటరిగానే ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధమవుతోందన్న ప్రచారం జరుగుతోంది. 2024 ఎన్నికల్లో కేవలం 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైన ఆ పార్టీకి స్థానిక ఎన్నికలు తమ బలాన్ని తిరిగి నిరూపించుకునే అవకాశం కావచ్చని నేతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. కూటమిలో విభేదాలు వస్తాయని గతంలో చేసిన అంచనాలు ఫలించకపోవడంతో ఇప్పుడు కొత్త వ్యూహంతో ముందుకు వెళ్లాల్సిన పరిస్థితి వైసీపీకి ఏర్పడింది.కొంతకాలం క్రితం వామపక్ష పార్టీలతో కలిసి పనిచేసే అవకాశాలపై చర్చ జరిగింది. ప్రజా సమస్యలపై ఉమ్మడి పోరాటాలు నిర్వహించాలనే ఆలోచన కూడా తెరపైకి వచ్చింది. అయితే ఆ స్థాయిలో రాజకీయ అవగాహన ముందుకు సాగలేదు. వామపక్షాలు తమ కార్యక్రమాలతో కొనసాగుతుండగా, వైసీపీ కూడా తన రాజకీయ మార్గంలోనే పయనిస్తున్నట్లు కనిపిస్తోంది.స్థానిక ఎన్నికలను 2024 అసెంబ్లీ ఎన్నికలతో పోల్చకూడదని వైసీపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. రెండేళ్ల కాలంలో రాజకీయ పరిస్థితులు మారాయని, ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరిగిందని ఆ పార్టీ అంచనా వేస్తోంది. తమకు గతంలో బలమైన పట్టు ఉన్న ప్రాంతాలను నిలబెట్టుకోవడంతో పాటు కూటమికి అనుకూలంగా వెళ్లిన కొన్ని స్థానాల్లో తిరిగి పుంజుకోవాలని వ్యూహాలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.అయితే స్థానిక ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికల కంటే భిన్నంగా ఉంటాయి. అభ్యర్థి వ్యక్తిగత ప్రభావం, స్థానిక సమస్యలు, సామాజిక సమీకరణాలు, గ్రామ స్థాయి సంబంధాలు ఫలితాలను ప్రభావితం చేస్తాయి. అందువల్ల ఈసారి ఎవరి అంచనాలు ఎంతవరకు నిజమవుతాయన్నది ఎన్నికల ఫలితాల తర్వాతే స్పష్టమవుతుంది.మొత్తానికి ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు కూటమి వర్సెస్ వైసీపీ మధ్య ప్రధాన పోరుగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు, ఇతర రాజకీయ సంస్థలు పోటీ చేసినా ప్రధాన రాజకీయ దృష్టి మాత్రం ఈ రెండు శిబిరాలపైనే ఉండనుంది. 2024లో కూటమికి వచ్చిన భారీ ఓటు మద్దతును అది ఎంతవరకు నిలబెట్టుకుంటుందో, వైసీపీ తన ఓటు శాతాన్ని ఎంతవరకు పెంచుకుంటుందో ఈ ఎన్నికలు తేల్చనున్నాయి.

**తెరపైకి కులం కార్డు...**

వైసీపీ నేతలు కుటుంబ వివాదాలకు, చేసిన నేరాలకు కులం రంగు పులుముకుంటున్నారు. మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావును, అతని కుమారుడిని ఈడీ అరెస్టు చేసింది. లిక్కర్ రవాణా టెండర్లలో వందల కోట్ల అక్రమాలు, దొంగ ఇన్‌వాయిస్‌లు, లగ్జరీ ఆస్తుల కొనుగోలుపై ఆధారాలతో దర్యాప్తు సంస్థ చర్యలు తీసుకుంటే... దానికి రాష్ట్ర ప్రభుత్వానికి గానీ, రాజకీయ కక్ష సాధింపులకు గానీ ముడిపెడుతూ బీసీ రంగు పులిమి బయటపడాలనుకుంటున్నారు.మరొకవైపు, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడి బైక్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన దానయ్య అనే నిరుపేద గొర్రెల కాపరి బీసీ కాదా? ఆ నిరుపేద కుటుంబానికి కనీస సానుభూతి తెలపకపోగా, నిందితుడిని రక్షించేందుకు చేసిన ప్రయత్నాలు ఏ తరహా బీసీ ఉద్ధరణకు సంకేతం? బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాల్సింది పోయి, కేసును నీరుగార్చే ప్రయత్నం చేసిన నేతలకు బీసీల పట్ల నిజమైన

ప్రేమ ఉందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నేరం చేసింది తమ వర్గం వారైతే ఒక న్యాయం, నిరుపేదలు బాధితులైతే మరో న్యాయమా అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.ఇక మరో నేత జోగి రమేష్ వ్యవహారంలోనూ ఇదే తీరు కనిపిస్తోంది. క్రిస్టియన్ మతాన్ని స్వీకరించిన వ్యక్తి సామాజిక మూలాలను పొలిటికల్ మైలేజ్ కోసం వాడుకుంటున్నారు. కుటుంబ వివాదంలో.. తమ కోడలికి అన్యాయం చేశారన్నది బహిరంగ నిజం. మరి ఆమె బీసీ బిడ్డ కాదా?. కుటుంబాన్ని సక్రమంగా ఉంచుకోలేక బీసీ అని కేకలేస్తే పనవుతుందా? .ఆర్థిక అక్రమాలు, తీవ్రమైననేరాలు , నిరుపేదల ప్రాణాలు తీసిన సంఘటనలు చోటుచేసుకున్నప్పుడు విచారణ ఎదుర్కోనాల్సిందే. కేవలం వైఎస్సార్‌సీపీలో ఉంటేనే బీసీలు అవుతారా? ఇతర పార్టీల్లోని వారు, సాధారణ ప్రజలు బీసీలు కాదా? చేసిన తప్పుల తీవ్రతను కప్పిపుచ్చుకోవడానికి కులాన్ని, మతాన్ని కేడర్‌గా వాడుకోవాలనుకుంటే ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. చట్టం తన పని తాను చేసుకుపోతున్నప్పుడు కులం వెనుక దాక్కోవాలనుకోవడం రాజకీయ చేతకానితనం అవుతుంది. కానీ వైసీపీ నేతలకు తెలిసిన విద్య అదే.

## కొలంబో టెస్టు: ముందే ముగిసిన నాలుగో రోజు ఆట..

# విజయానికి చేరువలో టీమిండియా

### కొలంబోలో టీమిండియా-శ్రీలంక రెండో టెస్టు

### లంకను ఫాలో ఆన్ కు దించిన భారత్

### నాలుగో రోజు వర్షంతో ముందే ముగిసిన ఆట

### రెండో ఇన్నింగ్స్ లో శ్రీలంక 229/6

### ఆతిథ్య జట్టుకు 16 పరుగుల స్వల్ప ఆధిక్యం




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, శ్రీలంక మధ్య కొలంబో వేదికగా జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్ ఉత్కంఠభరిత దశకు చేరుకుంది. అయితే, కీలకమైన నాలుగో రోజు ఆటలో వర్షం పదేపదే అంతరాయం కలిగించడంతో అంపైర్లు ఆటను ముందుగానే రద్దు చేశారు. ఆట ముగిసే సమయానికి, ఫాలోఆన్ ఆడుతున్న శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 229 పరుగులు చేసింది. ప్రస్తుతం 16 పరుగుల స్వల్ప ఆధిక్యంలో ఉన్నప్పటికీ, మ్యాచ్ పూర్తిగా భారత్ నియంత్రణలో ఉంది.

నాలుగో రోజు ఉదయం శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌ను 290 పరుగుల వద్ద ముగించిన భారత్, వెంటనే ఫాలోఆన్ ఇచ్చింది. తొలి ఇన్నింగ్స్‌తో పోలిస్తే రెండో ఇన్నింగ్స్‌లో శ్రీలంక బ్యాటర్లు మెరుగైన ఆటతీరు కనబరిచారు. ముఖ్యంగా, మరోసారి అద్భుతంగా ఆడిన పసిందు సూరియబండార (92), కమిందు మెండిస్ (55) భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు కీలకమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పి, శ్రీలంకకు మంచి ఆధిక్యం అందించేలా కనిపించారు. వీరి నిలకడతో శ్రీలంక శిబిరంలో ఆశలు చిగురించాయి.అయితే, దూకుడుగా ఆడే క్రమంలో కమిందు మెండిస్ చేసిన ఒక పొరపాటు మ్యాచ్‌ను మలుపు తిప్పింది. ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్‌లో అనవసర షాట్‌కు ప్రయత్నించి స్క్వేర్ లెగ్ వద్ద గాల్లోకి బంతిని లేపాడు. అక్కడ ఫీల్డింగ్ చేస్తున్న శుభ్‌మన్ గిల్ వెనక్కి పరుగెత్తుతూ అద్భుతమైన క్యాచ్ అందుకోవడంతో శ్రీలంక పతనం ప్రారంభమైంది. ఆ వికెట్ పడిన తర్వాత టీమిండియా పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. కొద్దిసేపటికే, సెంచరీకి చేరువలో ఉన్న సూరియబండారను మానవ్ సుతార్ పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ ధనంజయ డి సిల్వా (23), నిరోషన్ డిక్వెల్లా (6) కూడా ఎక్కువసేపు నిలవలేకపోయారు.వర్షం కారణంగా ఆట నిలిపివేసే సమయానికి, సోనల్ దినుషా (7), కేశర నువంత (3) క్రీజులో ఉన్నారు. మరో 8 ఓవర్లలో కొత్త బంతి అందుబాటులోకి రానుండటం భారత బౌలర్లకు మరింత అనుకూలించే అంశం. ఐదో రోజు వర్షం ముప్పు ఉన్నప్పటికీ, వాతావరణం అనుకూలిస్తే మ్యాచ్ ఫలితం తేలడం ఖాయం. ఈ మ్యాచ్‌లో గెలవాలంటే భారత్ మరో 4 వికెట్లు పడగొట్టి, ఆపై లక్ష్యాన్నిఛేదించాల్సి ఉంటుంది. బౌలర్లలో మానవ్ సుతార్ రెండు వికెట్లు తీయగా, సిరాజ్, ప్రసిద్ధ్, జడేజా, సారాంశ్ జైన్ తలో వికెట్ సాధించారు.

## వరల్డ్ నంబర్ వన్ బౌలర్‌గా స్టార్క్.. రెండోస్థానానికి పడిపోయిన బుమ్రా




**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) బుధవారం విడుదల చేసిన తాజా టెస్ట్ ర్యాంకింగ్స్‌లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. బౌలింగ్ విభాగంలో భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఆధిపత్యానికి తెరదించుతూ ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ తొలిసారిగా నంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. అదే సమయంలో, భారత వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ బ్యాటింగ్ జాబితాలో ఆరు స్థానాలు ఎగబాకి ఏడో ర్యాంకుకు చేరుకున్నాడు.బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో టెస్టులో మిచెల్ స్టార్క్ కనబరిచిన అద్భుత ప్రదర్శనే అతడికి ఈ అగ్రస్థానాన్ని అందించింది. ఆ మ్యాచ్‌లో మొత్తం 10 వికెట్లు పడగొట్టడం ద్వారా స్టార్క్ రెండు స్థానాలు మెరుగుపరుచుకున్నాడు. దీంతో అప్పటివరకు అగ్రస్థానంలో ఉన్న బుమ్రాతో పాటు న్యూజిలాండ్ బౌలర్ మ్యాట్ హెన్రీని అధిగమించాడు. మరోవైపు, శ్రీలంకతో జరుగుతున్న ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సిరీస్‌కు బుమ్రా దూరంగా ఉండటం అతని ర్యాంకింగ్‌పై ప్రభావం చూపింది. ఈ మార్పులతో బుమ్రా రెండో స్థానానికి, హెన్రీ మూడో స్థానానికి పడిపోయారు.36 ఏళ్ల స్టార్క్‌కు తన 15 ఏళ్ల సుదీర్ఘ టెస్ట్ కెరీర్‌లో నంబర్ వన్ ర్యాంక్ అందుకోవడం ఇదే మొదటిసారి. ఎక్కువ కాలం టాప్ 10లో ఉన్నప్పటికీ, అగ్రపీఠాన్ని ఎన్నడూ చేరలేదు. బౌలింగ్ జాబితాలో ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ ఒక స్థానం మెరుగుపరుచుకుని నాలుగో ర్యాంకుకు, స్పిన్నర్ నాథన్ లైయన్ రెండు స్థానాలు ఎగబాకి పదో స్థానంలో నిలిచారు.ఇక బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో రిషభ్ పంత్ దూకుడు ప్రదర్శించాడు. గాలెలో శ్రీలంకతో జరిగిన తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో మెరుపు అర్ధశతకం సాధించడంతో ఏకంగా ఆరు స్థానాలు ఎగబాకి సంయుక్తంగా ఏడో ర్యాంకులో నిలిచాడు. బ్యాటింగ్ జాబితాలో తొలి నాలుగు స్థానాల్లో ఎలాంటి మార్పు లేదు. ఇంగ్లండ్ ఆటగాళ్లు హ్యారీ బ్రూక్, జో రూట్ తొలి రెండు స్థానాల్లో కొనసాగుతుండగా, ఆసీస్ బ్యాటర్లు స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్ వరుసగా మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నారు. భారత్ బ్యాటర్ కేఎల్ రాహుల్ కూడా ఐదు స్థానాలు మెరుగుపరుచుకుని 30వ ర్యాంకుకు చేరుకున్నాడు.ఆల్-రౌండర్ల జాబితాలో భారత సీనియర్ ఆటగాడు రవీంద్ర జడేజా తన అగ్రస్థానాన్ని పదిలంగా ఉంచుకున్నాడు. ఇదే జాబితాలో పాట్ కమిన్స్ ఒక స్థానం మెరుగుపరుచుకుని ఏడో స్థానానికి చేరుకున్నాడు.

## అదరగొట్టిన భువీ.. యూపీ లీగ్‌లో లక్నో హవా



**హైదరాబాద్ పెన్ పవర్:** యూపీ టీ20 లీగ్ 2026లో లక్నో ఫాల్కన్స్ జోరు కొనసాగుతోంది. భారత సీనియర్ పేసర్, కెప్టెన్ భువనేశ్వర్ కుమార్ తన పదునైన బౌలింగ్‌తో మరోసారి మాయ చేయడంతో డిఫెండింగ్ ఛాంపియన్ కాశీ రుద్రాస్‌పై లక్నో ఫాల్కన్స్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆలస్యంగా ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో లక్నోకు ఇది వరుసగా మూడో గెలుపు కావడం విశేషం. రెండు రోజుల వ్యవధిలో కాశీ జట్టుపై లక్నోకి ఇది రెండో విజయం.లక్నోలోని ఏకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన లక్నో ఫాల్కన్స్ బౌలింగ్ ఎంచుకుంది. కెప్టెన్ భువనేశ్వర్ కుమార్ ఆరంభంలోనే అద్భుత స్పెల్‌తో చెలరేగాడు. పవర్‌ప్లేలోనే మూడు కీలక వికెట్లు పడగొట్టి కాశీ రుద్రాస్ టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. దీంతో కాశీ జట్టు 28 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో శుభమ్ చౌబే (32 బంతుల్లో 46) ఒంటరి పోరాటంతో కాశీ జట్టు కాస్త కోలుకుంది. అయితే, మరో పేసర్ అభినందన్ సింగ్ (3/16) మిడిల్, లోయర్ ఆర్డర్‌ను దెబ్బతీయడంతో కాశీ రుద్రాస్ 19.1 ఓవర్లలో 126 పరుగులకే ఆలౌట్ అయింది. భువనేశ్వర్ 20 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు.127 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో ఫాల్కన్స్‌కు ఓపెనర్ మహమ్మద్ సైఫ్ (8 బంతుల్లో 17) మంచి ఆరంభాన్ని ఇచ్చాడు. అయితే, కాశీ బౌలర్ సంగమ్ సింగ్ ఒకే ఓవర్లో సైఫ్‌తో పాటు అజీత్ వర్మ (0)ను పెవిలియన్‌కు పంపి షాకిచ్చాడు. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన హిమాన్షు సింగ్ (41 బంతుల్లో 64; 9 ఫోర్లు, 2 సిక్సర్లు) దూకుడైన అర్ధశతకంతో ఛేదనను నడిపించాడు. జట్టు స్కోరు 109 వద్ద అతను ఔటయ్యేసరికే లక్నో విజయం దాదాపు ఖాయమైంది. మధ్యలో కొద్దిసేపు వర్షం ఆటంకం కలిగించినా, ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన ప్రియమ్ గార్గ్, కీపర్ కార్తికేయ సింగ్ లాంఛనాన్ని పూర్తి చేశారు. లక్నో ఫాల్కన్స్ 24 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది.మ్యాచ్ అనంతరం 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్న భువనేశ్వర్ కుమార్ మాట్లాడుతూ, "మేం టోర్నీ మొదలుపెట్టినప్పుడు పాయింట్ల పట్టికలో వెనుకబడి ఉన్నాం. కానీ గత మూడు మ్యాచ్‌లలో అద్భుతంగా ఆడాం. ఇది మాకు చాలా మంచిది, పట్టికలో పైకి వెళ్లేందుకు సాయపడింది," అని అన్నాడు. తన బౌలింగ్ ప్రణాళికపై స్పందిస్తూ, "పిచ్ బాగుంది, కొద్దిగా స్వింగ్ లభించింది. సరైన ఏరియాల్లో బంతులు వేయడమే నా ప్రాథమిక ప్రణాళిక. అదృష్టవశాత్తూ అది ఫలించింది. సాధారణంగా రెండు, మూడు బంతులకు మించి స్వింగ్ లభించదు. కానీ ఈరోజు నాకు బాగా కలిసొచ్చింది.

## 'టాక్సిక్' ఎలా ఉంది? యశ్ సినిమాకు పబ్లిక్ టాక్ పాజిటివా.. నెగిటివా?







యష్ నటించిన భారీ అంచనాల చిత్రం 'టాక్సిక్' ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. KGF 2 తర్వాత దాదాపు నాలుగేళ్లకు యశ్ సినిమా రావడంతో అభిమానుల్లో భారీ హైప్ నెలకొంది. అయితే సినిమా చూసిన ప్రేక్షకుల నుంచి వస్తున్న తొలి స్పందనలు మాత్రం మిక్స్‌డ్‌గా ఉన్నాయి.

సినిమాకు ప్లస్ పాయింట్స్

యశ్ స్క్రీన్ ప్రెజెన్స్‌కు మంచి రెస్పాన్స్

యాక్షన్ సన్నివేశాలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి

రవి బస్రూర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ హైలైట్‌గా నిలిచిందనే టాక్

భారీగా తెరకెక్కించిన విజువల్స్, మేకింగ్‌కు ప్రశంసలు

యశ్ పెర్ఫార్మెన్స్ కెరీర్‌లో బెస్ట్ అని కొందరి అభిప్రాయం

క్లైమాక్స్‌కు మంచి స్పందన వస్తున్నట్లు ప్రేక్షకుల కామెంట్లు

**మైనస్ పాయింట్స్ ఇవే..**

3 గంటల 12 నిమిషాల రన్‌టైమ్ కొంత ఇబ్బందిగా అనిపించిందనే టాక్కథనం నెమ్మదిగా సాగుతుందని కొందరు అంటున్నారు

క్లిష్టమైన నేరేషన్‌తో కథ అర్థం చేసుకోవడం కష్టంగా ఉందనే అభిప్రాయాలుపాత్రల పరిచయం, డైలాగ్స్‌పై విమర్శలు

ఎడిటింగ్, స్క్రీన్‌ప్లేపై కొంతమంది ప్రేక్షకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారుఅధిక హింస కారణంగా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చకపోవచ్చునే టాక్

?? **కథేంటి?**

1950ల నాటి గోవా నేపథ్యంలో కథ సాగుతుంది. పోర్చుగీస్ పాలన సమయంలో సముద్ర మార్గంలో జరిగే స్మగ్లింగ్, గ్యాంగ్‌ల మధ్య ఆధిపత్య పోరు, నేర సామ్రాజ్యాల చుట్టూ కథ తిరుగుతుంది.

ఈ నేర ప్రపంచంలోకి అడుగుపెట్టిన రాయా తనకంటూ ఓ సామ్రాజ్యాన్ని నిర్మించుకుంటాడు. అయితే కుటుంబ బంధాలు, ప్రేమ, నమ్మకద్రోహం, ప్రతీకారం అతడి జీవితంలోకి రావడంతో కథ కీలక మలుపులు తిరుగుతుంది.

యశ్ ఈ సినిమాలో డ్యూయల్ రోల్‌లో కనిపించడం కూడా ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

**యశ్ పెర్ఫార్మెన్స్ ఎలా ఉంది?**

'ఖ+ఖీ'లో రాఖీ భాయ్‌గా మాస్ ఇమేజ్ సొంతం చేసుకున్న యశ్.. 'టాక్సిక్'లో మరింత డార్క్ షేడ్స్ ఉన్న గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించాడు. అతడి బాడీ లాంగ్వేజ్, యాటిట్యూడ్, యాక్షన్ సీన్స్‌కు అభిమానుల నుంచి మంచి స్పందన వస్తోంది.

**మరి పబ్లిక్ టాక్ పాజిటివా.. నెగిటివా?**

ప్రస్తుతం వస్తున్న స్పందనలను బట్టి 'టాక్సిక్'కు మిక్స్‌డ్ టాక్ వినిపిస్తోంది యశ్ అభిమానులకు మాత్రం సినిమ బాగా నచ్చుతున్నట్లు తెలుస్తోంది. అయి సాధారణ ప్రేక్షకుల్లో కొంతమంది స్లో నే ఎక్కువ రన్‌టైమ్, కాంప్లెక్స్ స్క్రీన్‌ప్లేపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**మొత్తంగా:** యశ్ స్క్రీన్ ప్రెజెన్స్, యాక్షన్, BGM, భారీ మేకింగ్ సినిమాకు బలంగా నిలవగా.. కథనం, రన్‌టైమ్, స్క్రీన్‌ప్లే కొన్ని వర్గాల ప్రేక్షకులకు మైనస్‌గా మారినట్లు తొ టాక్ సూచిస్తోంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com